భూషణము. దానికినిదర్శనముపకారికినుపకారముసేత. ఇట్లైనసజ్జనులచర్య లుండును. సత్పురుషులుగీర్తించుటచేబుణ్యమగు.

భ—ఓరిమిగలిగియుండుటెట్లు. రక్షించుటను పనినమ్మకముండెనేనిఓరిమిచేయవచ్చును. నీనమ్మకమేది. స్త్రీలోలుడవైయుండిభక్తులమొఱాలించుటేది. దీనాధారుడవు, ఆపత్సఖుడవు, అనాథనాథుడవు, అశరణశరణ్యుడవు. అనెడిబిరుదులు. కాకిబంగారు నేతిబీరకాయలట్లున్నవి.

శ్రీ—నన్నునమ్ముటకష్టము. కష్టములకోర్చరేని గొప్పమేలుచేయుదును. స్త్రీలోలుడవనినిందించుచుంటివి. నేనుస్త్రీలోలుడగాను. నాసంగతినేనేచెప్పుటయాత్మస్తుతియగును. అదిపాపము. తెలియనివారికిజెప్పనపుడాత్మస్తుతిగాదు.

భ—కాదుచెప్పు.

శ్రీకృ—భక్తులుమాప్రార్థనవినడందురు. బ్రహ్మాదులులోకవ్యవహారమారయుడందురు. ఇంద్రాదులుమాకార్యములుచూడుడందురు. ఋషులుదర్శనమీయుడనుదురు. లక్ష్మిమోముద్రిప్పును. భూమిగౌగిలీయదు. నీళజడబంతులుపెట్టికొట్టును. రుక్మిణినాయొద్దనుండడనును. సత్యాతన్నును. జాంబవతిచుంబనమీయదు నాగ్నజిత్తిచిత్తమీయదు. కాళిందిహేళనముచేయును. భద్రత్రాగుబోతు బలభద్రునితమ్ముడా, వెన్నదొంగా తొంగిచూడవచ్చితివాయను, సుదంతయగుమిత్రవిందయెంతవాడవు. గోపాలా నాపాలికీవేళవచ్చితివా యనిబుగ్గలువొడుచును. లక్షణనీకిదిలక్షణముగాదనితిట్టును. నాయవస్థయిట్టులున్నది. నేనందఱికార్యములుచేయుచున్నాను. వీరందఱనృతమాడుచున్నారు. నేనుసత్యప్రవర్తకుడనైయున్నాను.

భ—ఓహోహోనీవొక్కడవప్రామాణికుడవు. వీరందఱప్రామాణికులు. నీవొక్కడవేసత్యమవు. సత్యవాదివిసత్యకాముడవు, సత్యసంకల్పుడవు. సత్యకాలమవు. సత్యస్వరూపుడవు. వీరందఱసత్యవాదులు. వీరందఱు మిథ్యయే. అంతయునసత్యమే. మఱేమియక్కఱలేదు. ఒక్కసంగతిచెప్పెదను. నీవన్నదేనిజము. "ముడ్డిగాల్చినమ్మకంధాకసము

నూ అనుసామెతకలదు. ఏదోరుజపడవచ్చినపుడు నీకుమ్రొక్కుకొందురు. మ్రొక్కు చెల్లించుకొందురు. నిలువు దోపు దోచికొందువు. అంతతో తీరక నెత్తిమీదిబొచ్చుగూడ గత్తిరించివుచ్చుకొందువు. అందాక నీకడుపుబ్బదీఱ దయ్యె. ఈలంచముగాక మ్రొక్కుకొనిమఱచినవారికి మ్రొక్కు చెల్లించువఱకు మూసాపరాధములువిధింతువు. నమ్మినదేవుడు రక్షించుమార్గమిదే.

శ్రీకృ—నాకు మ్రొక్కుమని బతిమాలలేదు. లంచమిమ్మని వేడలేదు. ఓరిమిలేకను, నమ్మకములేకను, భక్తులుచేసికొనుపనియే యది. అప్పుడును నేను మేలేచేయుచున్నాను. మీరాడినమాట తప్పరాదు. అది జరిగిపోవుటకై దండనరూపమున జ్ఞప్తికిదెచ్చుచున్నాను. అనృతమాడుట మిక్కిలి పాపము. ఏపాపినైన మోయుదునుగాని యసత్యము పలికెడువానిని మోయజాలనని భూదేవి బ్రహ్మతో జెప్పెను. ఆపదమ్రొక్కులు సంపదమఱపులు నని లోకోక్తి గలదు. కష్టకాలములో నన్ను దలపనక్కఱలేదు. సంపదలోనున్నపుడే నీశరీరమున వాతపైత్య శ్లేష్మనాడులు సమముగనాడుచు మనస్సు సుస్వస్థతనుండి బుద్ధివికాసముగానున్నపుడు నన్ను, నజుని, విశ్వరూపుని దలచెదవేని నీవు మరణమునొందునపుడు, తెలివిలేక కాష్ఠపాషాణ సన్నిభుడవై యుండగా నిన్ను నేనే స్మరించిపరమగతినొందింతును. అట్లె యాపదలందును రక్షించెదను. ఆపదలందుమాత్రము స్మరించి సంపదలందు మఱచిరేని నారక్షణమంతగా నుండదు.

భ—ఆపత్కాలమందు దలచిన రక్షించెదవని యనేకప్రమాణములు గలవే, వానిగతియేమి; ఇదినీ యిష్టమా, నీకాటయా, స్వాతంత్ర్యమా?

శ్రీకృ—దీనికి ననేకములగు విషయములతో గొప్పయుత్తర మీయవలెను. ముందుచెప్పెదను. నీవింకంజెప్పవలసినది చెప్పుము.

భ—అపుడు భక్తుడు మాట్లాడుటలేదు.

శ్రీకృ—భక్తుడా! యేమిమాట్లాడవు. ఏమోహములోనుంపుచున్నా

వృ. నీకు గలిగిన సంశయము చెప్పుము.

భ—నీవార్చెడువాడవా, తీర్చెడువాడవా, నీయిష్టానుసారము వర్తించువాడవు. నాకుదిక్కులేదు. దేవుడున్నాడా? ఉన్న నన్నేల రక్షింపడు.

శ్రీకృ—నీహృదయతాపమార్చెడువాడనునేనే. నీవునావాడవనియు అచెడువాడను నేనే. నీసంశయములదీర్చువాడనునేనే. నీకష్టములంబాపిమేలుచేయువాడనునేనే. దిక్కునేనే. దేవుడనునేనే. నేనుండగా నీరక్షణమునకు భయమేల. నావస్తువునునేను, రక్షించుకొనుట విధియైయుండగా బిచ్చివాడా నీవువృథాయాసపడెదవేల?

భ—రక్షించుము, మాను, ఇంతమట్టునకైన మీదగదా యీమాట యైననంటివి. అదియు నమ్మను. నీసొమ్ము నీవు దీసికొని మాసొమ్ము మాకీయరాదా. ఏతగవులుండవు.

శ్రీకృ—నీసొమ్మేమిటి.

భ—అపుడే యుబద్ధమువచ్చినదా? నీశరీరము మాసొమ్ము గాదా.

శ్రీకృ—శరీరమేమిచేసికొందువు.

భ—ఆత్మలకు శరీరమీయగలశక్తి నీకుగలదు. శరీరములకాత్మనీయగలశక్తి భక్తులకుగలదు. కబీరుదాసు మొదలగు భక్తులచరిత్రలువినలేదు. శరీరమేమిచేసికొందువని వెఱ్ఱిమాట యాడెదవేం. మాసొమ్ముదాచికొందుము. తిందుము. ఎరువిచ్చికొందుము. తాకట్టుపెట్టికొందుము. కాకిపిల్లకాకికిముద్దు. ఎవరిసొమ్ము వారికభిమానముగాదా?

శ్రీకృ—తాకట్టు మాని యమ్ముకోరాదా.

భ—ఉమ్మడి సొమ్ము. అమ్మ కమ్మునకు నమ్మతమ్ముగాదు. లక్ష్మి తగవుపెట్టును. తక్కిన సవతులును వత్తురు. బలికిదాకట్టువడితివి. తెలియబడ కింకెందఱకు దాకట్టువడియుంటివో, తాకట్లమీద సొమ్మెక్కునరాదు. నిన్నమ్మితే దమ్మిడీకెవ్వడుగొనడు. లక్ష్మితో గలిపియమ్మితే విలువగలుగును. అంతసొమ్మిచ్చి కొనలేరు.

శ్రీకృ—లక్ష్మితో గలిసిన నతవిలువయేల.

భ—స్త్రీబతుకు, భోగము, వైభవాదులన్ని లక్ష్మివల్లనేకలిగినవి.

శ్రీకృ—అదేమి?

భ—లక్ష్మి నీకుధర్మము. ఆమెను బట్టి [illegible]

ములు వానింబట్టి కల్యాణగుణాకరత్వము, దానింబట్టి మఱికొన్నియు గలిగినవి.

శ్రీకృ—నాకు లేనిగుణములు లక్ష్మితో జేరి నపుడు మాత్రము గలుగునా?

భ—ఉష్ణ, శీతగుణములు వస్తువులకు జేరినపుడా పదార్థములాగుణధర్మములనొందును. ఉప్పువట్టిది దినదర్హముగాదు. పదార్థములలో గలిసినపుడు దినవచ్చును. నార పూవులతో గుచ్చబడి పరిమళముగలదగును. ఇవిప్రత్యేకము గుణహీనములై యుండును. అట్లె నిన్నొక్కని బుచ్చుకొన్నన్న నెవ్వరుప్పగల్లయిననీయరు. ఊరకపుచ్చుకొన్నన్నై వేద్యశేషమందురు. ఇట్టి నిన్ను నమ్మిన ఫలమేమి?

శ్రీకృ—నన్ను దిట్టుచు బనికిమాలిన వస్తువైన నన్ను గోరుటేల. వదలివేయరాదా.

భ—స్వార్జితమును నభిమానమున విడువలేరు. దండుగకొప్పనుగాని ధర్మమున కొప్పడు. రచ్చలకెక్కి తగవులబడి వేలయినను వెచ్చబెట్టునుగాని కాసయిన మంచికార్యమునకీయజాలడు. లోభి యట్లె నీవల్ల ఫలము రాకున్నను కష్టార్జితముగాన బారవేయలేడు.

శ్రీకృ—పనికివచ్చెడు లక్ష్మిని గొలువరాదా.

భ—అందులోను నీవెవత్తువు. విష్ణుపత్ని. రామవక్షస్థలాలయ.

శ్రీకృ—సూర్యుడో?

భ—అందున నీవున్నావు. "సవితృమండలమధ్యవర్తి."

శ్రీకృ—ఇక నీకు దేవుడు లేడు.

భ—ఉన్నాడు.

శ్రీకృ—ఎవడు.

భ—శివుడు.

శ్రీకృ—అతడు, తామసుడు.-త్రిగుణి. సర్వజ్ఞత్వము గలవాడు.

భ—సర్వజ్ఞత్వము నీకు గలదా. సొత్తిచ్చెడి నీయుపకారమేది. నీకంటె నతడే నయము.

శ్రీకృ—ఏమిటా నయము.

నీకు	నీభక్తులకు	శివునికి	శివభక్తులకు
దివ్యభవనము,	ఎండ, గాలి వాన, గల యడవి,	శ్మశానము,	మేడలు, మిద్దెలు.
అలంకారములు,	కూటికి లేదు	బూడిద, పాములు. ఎముకలు, పుర్రెలు.	రత్న, సువర్ణ, భూషణములు,
పీతాంబరము,	గోచి	దిగంబరుడు, చర్మము,	దుకూలములు,
ఒకరిద్దఱు ముగ్గురు, ఎనమండ్రు, 16000 భార్యలు.	స్వకాంతలుగావలె,	ఇద్దఱు,	అనేకలు, వేశ్యలు.
పప్పు, ధప్పళము, పిండివంటలు, పులిహోర, దినమునకు 99 సార్లు చల్దికూటిసన్యాసివి వెన్న సంజుకొనబెట్టవలె నీకు వెన్న పాములకు పాలవలెనిష్టమైనది,	ఉపవాసము,	రాత్రి నిశివేళదినును విషముదినును,	శాల్యన్నాదులు.

భ—ఎల్లవిధాలశివుఁడు నీకంటెఁ మేలైనవాఁడు. అతనిఁగొల్చిన భక్తులుసుఖులై, భాగ్యవంతులై సంతానముగలిగి వర్ధిలుచున్నారు. నీ యొక్కన యేమియుఁ కనుపడదు. అసత్యము, శరణాగతత్యాగము రెండుఁగనుపడుచున్నవి. తిర్యగ్జాతియగు కపోతము తన్నుఁ జంపుటకువచ్చిన బోయవానివలలోఁజిక్కి తన్నుశరణుబొందిన యాబోయవానికి దనమగని నాహారముగనిచ్చి రక్షించెను. ఆమాత్రము నీతి నీకు లేకపోయెఁగదా.

శ్రీ—శివునికిజగత్కారణత్వరక్షకత్వములు లేవు అతఁడు దేవుఁడుగాఁడు

భ—శివుఁడే దేవుఁడు. అతఁడెవ్వనినుండును అతనినిదహరాకాశమునధ్యానింపవలసినదని శ్రుతులుగలవు.

శ్రీ—నారాయణుఁడుజగత్కారణము. బ్రహ్మరుద్రులుగారు. నారాయణునిగొలువవలసినదని యుపనిషత్తులున్నవి.

భ—మీమీతగువులు తీర్చువారెవరు. ఎవఁడైననేమి, రక్షించినవాఁడు దేవుఁడు, మానినదిమందు, బ్రతికినదియూరు. నీమాటలే వేదము కర్తవ్యాంశము ముఖ్యము.

శ్రీ—నేనునాభక్తులకిహలోకసుఖములు, భోగములు, సంతానము భాగ్యము, భూములు, గృహములు నీయగలను. స్వర్గమోక్షము లీయగలను. ఇహలోకసుఖములును భోగాదులును స్వర్గసుఖాదులును, అల్పము, నస్థిరమునైనవి. కానఁబరమైకాంతభక్తులవిఁగోరరు. భూలోకముకంటెస్వర్గమందెక్కువకాలమున్నను, పుణ్యక్షయముగాఁగానే వేశ్యధనహీనుఁడైన విటునిబోదోలినట్లు దేవతలుపుణ్యహీనుని గెంటివేయుదురు. కాబట్టి తుచ్ఛములైన స్వర్గసౌఖ్యములు నిరయప్రాయముగానెంచి యుత్తమభక్తులు ముక్తినేగోరుదురు.

భ—స్వర్గమునకు నీయధికారమేమున్నది.

శ్రీ—నేనుసర్వదేవతామయమూర్తిని, సర్వవ్యాపకుండను, సర్వాంతర్యామిని, సర్వశక్తుఁడను, సర్వజ్ఞుఁడను. ఏ దేవుఁబూజించినను అదినాకే చేరును. దానిఫలమునేనేయిచ్చెదను. అట్టిదేవతాంతర్యామినై యర్చనగొనుచును. ఆకాశమునుండిపడిననీళ్లు సముద్రమును జేరినట్లు ఎల్లదేవతల

పూజనాకే చేరును జ్ఞానములేనిపక్షి రక్షింపగా సర్వశక్త్యాదిగుణములుగ లనేను రక్షింపలేననుకొనుట నీయవివేకము. నేనంతనీతిలేనివాఁడనుగాను నీకొక్క కపోతవృత్తాంతమే తెలియును. కండుమునివాక్యములు, వ్యాఘ్రివానర, ఋక్షవ్యాఘ్రి, నహుషబృహస్పతిసంవాదములు మొదలగునవియు గలవు. తెలిసికొనుము. శరణాగత రక్షణ త్యాగములంగూర్చి విశేషముగాఁదెలియును.

భ—శాస్త్రములనేకములున్నవి. అనుష్ఠానమేది..' నీతిలేనివాఁడను; అనిరామసహస్రనామములలో గలదు. నీవురహస్యముగా శివునిచెవిలోఁజెప్పినావు. అది * దిక్కులన్నిటవ్యాపించినది.

శ్రీ—దానియర్థమట్లుగాదు. నీతిమార్గ అనియేపదవిభాగము, పెద్దలిట్లేనిర్ణయించినారు.

భ—మాపెద్దలు,, అనీతిమార్గ,, అనియేచెప్పినారు.

శ్రీ—నేనున్నరాజ్యమున ఈతిబాధలుండవు.

భ—మారాజ్యమంతట ఈతిబాధలే. పాండిత్యముండునేని మెండుగ నర్థములుచేయవచ్చును. ఇవిస్వార్థములుగాని సార్థకములుగావు. నీవునీతిమంతుఁడవుగావు. అన్యాయార్జితవస్తువులుండవు. కావుననే లక్ష్మి నిన్నువిడిచిపోయినది. న్యాయమయినసొమ్ము నష్టేటబడినను పోదనినీకులక్ష్మిదొరికినందుకు జెప్పినావుగాని యదిపాటిలేదు.

శ్రీ—చాలాదూరము పోయినావు. అన్యాయార్జితమగు ధనాదులు నిలుపవు. కొందఱువృద్ధిబొంది భాగ్యవంతులై భోగవంతులై యాయుష్మంతులై యుందురు. ఈజన్మమున మిగులపాపముచేయువారై యుందురు. వారికలిమికి గారణమీజన్మకృతపుణ్యముగాదు. పూర్వజన్మసంచితము. ఈజన్మమునజేసినది ముందుజన్మములననుభవింపబడును. అపుడీధనాదులన్నియునశించును. వేళ్లతోఁగూడ బెనుగాలిచే గొప్పచెట్టుపెకలింపబడునట్లు అధర్మముచే నన్యాయప్రవర్తకులు మొదలంటనశింతురు.

లిఖితుని కథ.

---

* దిశశ్రోత్రే).

లిఖితుఁడను విప్రుఁడొకనాఁడు నడచివచ్చి డస్సిగొని యన్నతోఁటలో సీపండొకటి యన్నకుఁ జెప్పక కోసికొని తినెను. అన్నకది తెలిసి తమ్ముని జూచి యజమానితోఁ జెప్పి యనుమతిఁ బొందక కాయఁ గోయుట దొంగతనమగు. రాజునొద్దకేగి శిక్షఁ బొందిరమ్మనియె. అంతట లిఖితుఁడు రాజునొద్దకేగెను. రాజు లిఖితునెదుర్కొని యథోచితపూజలొనర్చి వచ్చిన కారణమడిగెను. లిఖితుఁడు తనవచ్చినపనిఁ జెప్పి శిక్షింపుమని రాజునకుఁ జెప్పె. అదివిని రాజు వెఱఁగుపడి యయ్యా మీరు బ్రాహ్మణులరు. తపోవంతులరు. నేను శిక్షింపఁజాలనన్న బ్రాహ్మణుఁడిట్లనె. రాజవర్యా నీవు నన్ను దండింపనియెడల నేను నరకమునఁ బడవలెను. నన్ను శిక్షింపవేని నిన్ను శపింతుననియె. అందుకు రాజు భయపడి దొంగతనము చేసెంగాన విప్రుని చేతులు రెండు తెగగొట్టుఁడని భటులకాజ్ఞాపించె. వారట్లు చేసిరి. అపుడు లిఖితుఁడు నెత్తురుగాఱుచుండఁగా నిందు బాధగలిగి యన్నదగ్గఱకు రాగా నతఁడు చూచి సంతసించి బాహుదానదిలో స్నానముచేసి రమ్మనిపంపె. లిఖితుఁడు బాహుదలో మునుగఁగనే బాహువులు రెండును వచ్చె. బాధనివారణ యయ్యె. అపుడతఁడతి కుతుకమున నన్నకడకుఁ జని చేతులుఁ జూపించి మ్రొక్కె. అన్న తమ్ముని నాలింగనమొనర్చి తండ్రి చేతులు నరుకఁబడి రక్తము గాఱఁగా నొచ్చి వచ్చినపుడు దుఃఖింపక యానందమొందితి. కారణము నీకు దెలియదాయె. నీకు యమదండన దప్పినది. పాపము, ఖ్యాపనము వలన, ననుతాపమున, దపమువలన వేదాధ్యయనమున, దానమున నశించును. తపము వ్యయమొనర్ప రాదు. వేదాధ్యయనమట్టిదియె కావున రాజదండన నొందుమని చెప్పితి, నీవు పండుతినుటకు స్వాతంత్ర్యము గలదు. నీకె యిట్లుండ బరుల మోసపుచ్చి చెఱుపు చేయువారిం జెప్పవలెనా యనియె. కాబట్టి భక్తుఁడా, కన్నము వేసి దారులలో దోచుకొనువారి పాపమునకు మేర లేదు. ఇట్టివారితో నన్నించి, క్షేత్ర విడిచిపోయిన దరుట గూడదు. లక్ష్మినిముట కధి గారణముగాదు. పైకి బత్తివరలకరణి నటించి పెనిమిటులకు జేటొనర్చుచెనటి తొయ్యలులుగలరు. జడలో గత్తి పెట్టుకొని రాత్రి పడుకగదిలోనికి వెళ్ళి నిదురించుచున్న రాజును భార్య చంపె. నూపురమునకు విషముబట్టిం

చికాని కాశిరాజును భార్యచంపె. లక్ష్మియట్టిదిగాదు. నేను నీతిమంతుడనె. నాగుణములింకను జెప్పెదవినుము.

1. ఉదారత్వ, 2. కారుణికత్వ, 3. వాత్సల్య, 4. అనాలోచితవిశేషాశేషలోక శరణ్యత్వ, 5. నిరుపాధిక సర్వస్వామిత్వములు గలవు.

భ—వీని కర్థమేమి?

శ్రీకృ—1. నీవంటి భక్తులు నాగుణములకు బ్రకాశముగలుగజేసిరి.

2. భక్తులయెడ లక్ష్మింగూడ దయగలిగియుందు.

3. భక్తులపాపము లెక్కగొనను.

4. భక్తులు కొలిచినను గొలువకున్నను రక్షింతును.

5. నీబంధుమిత్రులు నీవలన నక్కఱగలిగినపుడు నిన్నాశ్రయింతురు. అవియేవియు లేకన్నే నీయాత్మనాసొమ్మని యభిమానింతును. ఖ్యాతికి, లాభమునకాశించిఫలమీయను,

భ—నీమాటలు వినగా నాకేమియు దెలియలేదు. స్వతంత్రుడవని యొకరీతిని, భక్తపరతంత్రుడవని యొకరీతిని సోపాధికుడవనియొకరీతిని దోచుచున్నది.

శ్రీకృ—ఇంకను వినుము. జ్ఞానము, శక్తి, బలము, ఐశ్వర్యము, వీర్యము, తేజము, అను నాఱుగుణములు ముఖ్యములు, వానింబట్టి నన్ను భగవంతుడందురు. మఱియు, పూర్తి, ప్రాప్తి, సౌలభ్య, సౌశీల్యములునుగలవు. సోపాధికత్వమెట్లు.

భ—భక్తులు నీగుణప్రకాశత చేసిరందునగదా యుదారుడవైతివి. అది నాల్గవగుణమునకు విరుద్ధమాయెను.

శ్రీకృ—అట్లుగాదు. పువ్వుదాచినపుడు వాసనదెలియదు. పైకిదీయగానే వాసనగొట్టినది. ఇందు సోపాధికత్వమేమున్నది.

భ—ఇన్నిగుణములు గలిగియు నన్ను విడిచితివి. నిన్ను నమ్మరాదు. శివుని గొల్చెదను. చెంబెడునీళ్ళతో నభిషేకము చేసితినేని కైలాస నిచ్చును.

శ్రీకృ—ఏ సునమస్కరించిన వైకుంఠమిచ్చెదను.

భ—అతడు నీనామముచెప్పిన నిచ్చును.

శ్రీకృ—నాపేరు తలచిననిత్తును.

భ—పోట్లకు వచ్చుచున్నావు.

శ్రీకృ—నన్ను నమ్ము.

భ—నమ్మికెట్లు.

శ్రీకృ—లక్ష్మితోడు.

భ—అది తల్లి. ఎక్కువనేల. సీతాయమ్మవాయమ్మ మంగళసూత్రమహిమనేయున్నది. పూర్వనాథులవలన గలిగినగండములన్ని యామెవల్లనే దాటినవి.

శ్రీకృ—నాతోడు.

భ—అదియుగాదు. గోడయున్న చిత్రము.

శ్రీకృ—ఇంకేమిచేయుమనెదవు.

భ—ఏమో.

శ్రీకృ—ఘోర పాపములపై శపథము చేయుదునా.

(భక్తుడాలోచించి.)

భ—చేయుము.

శ్రీకృ—పంచమహాపాతకుడు, బ్రాహ్మణ కార్యము చేయనివాడు, బ్రాహ్మణులనవమానించినవాడు, బ్రాహ్మణులంగని నమస్కరింపనివాడు, బ్రాహ్మణులవలన లంచముదిని కార్యముచేయనివాడు, బ్రాహ్మణులసొమ్ము హరించినవాడు, అప్పిచ్చి యెక్కువవడ్డి పుచ్చుకొనువాడు, పాలీయనికాలమున గోవుల బాలింపనివాడు, గోవులహింసించువాడు, అబద్ధసాక్ష్యమిచ్చువాడు, అన్యాయవాదము చేయువాడు, అన్యాయముతీర్పు చెప్పువాడు, పరస్త్రీలోలుడు, పరధనాసక్తుడు, ఇండ్లుగాల్చువాడు, విషముపెట్టువాడు, భార్యనమ్మువాడు, ఒకనిభార్యనుహరించువాడు, భూమినిహరించువాడు, ఫలప్రదవృక్షములనరుకువాడు, వేదశాస్త్రపురాణాదులనిందించువాడు, పెద్దలతిరస్కరించువాడు, భగవద్భక్తుల దూషించువాడు, ద

రిద్రులకు, దీనులకు, వికలాంగులకు, వృద్ధులకు. ధనశక్తికొలది నుపకరిం పనివాడు, తలిదండ్రులబోషింపనివాడు, తలిదండ్రులకు వినయమునూ పనివాడు, కారణములేకకలహపడువాడు, ఆకలిగొని వచ్చినవారికన్న మీయనివాడు, దాహమైనవారికిదాహమీయనివాడు, ఎండవానలప్పుడువి డియరగుపై కూర్చుండనీయనివాడు, బ్రహ్మచారియైస్త్రీసంగమము చేయు వాడు, గృహస్థుడై తక్కినయాశ్రమములవారి నాదరింపనివాడు, యతి యై కపటము, డంబముగలిగి ధనమార్జించువాడు, వానప్రస్థుడైయూ ళ్ళలోదిరుగువాడు, తప్పుకొలలు, తప్పుతూనికయుచేయువాడు, ఉత్తమ వర్ణుడు హీనవృత్తినున్నవాడు, అధమవర్ణుడుత్తమవృత్తినున్నవాడు, త నయింటికి నీళ్ళకువచ్చిన పొరుగింటియమ్మతో కొళాయివద్ద పోట్లాడిన యూడుది, యూరక భర్తను నిందించినయూడుది, పరపురుషులతో దిరిగి నయూడుది, పర్వములయందును, బగటియందును, స్త్రీసంగమముచేయు వాడు, ఇందు స్త్రీప్రేరేపణయుండనేని స్త్రీయును, తనయింటియరుగుపై ని బరున్న జంతువును లేవగొట్టినవాడు, గోబ్రాహ్మణదేవతాకార్యము లు చేయువారికి విఘ్నమొనర్చువాడు, రాజద్రోహి, స్వామిద్రోహి, గు రుద్రోహి, మిత్రద్రోహి, విశ్వాసఘాతయొనర్చువాడు, పరోపకార ముచేయనివాడు, పరాపకారముచేసినవాడు, ఇందులో పురుషులకుజెప్పి నపాపములు స్త్రీలకు సామాన్యమేని యట్టిస్త్రీలును, ఏపాపములబోవు దురో శరణాగతుల రక్షించెదనని చెప్పి రక్షింపనివాడా పాపముల బోవును. నేనిన్ని నరకములనుభవింపవలసినదా.

భ—నాకర్మమునకు నీవుకర్తవా.

శ్రీకృ—నేజెప్పినమాటలన్ని నట్టివా.

భ—నన్ను ముట్టుకొను నామాలకాకేయుంటివి.

శ్రీకృ—సంబంధవల్లనందును.

భ—దేనికి సంబంధము.

శ్రీకృ—జీవునికి, కర్మమునకును.

భ—నీకు జీవునికిని సంబంధమేమి?.

శ్రీకృ—అడుగనిదే యమ్మయిన బెట్టదు. "రక్ష్యాపేక్షాం ప్రతీక్షతే."

భ—నీనిరుపాధికత్వముపోయినది. పోనీ, నారాయణాయనగా నొకని రక్షించినావు. ఇంకొకనికూరకున్నావు.

శ్రీకృ—వానికిభక్తి లేదు.

భ—నీనామమహాత్మ్యము చెడినది.

శ్రీకృ—వానికి పాపమెక్కువయున్నది.

భ—నీవాత్సల్యముపోయినది. కర్మప్రధానమైనచో, నీకారుణికత్వము చెడినది. శక్తి చెడినది. ఔదార్యము చెడినది. స్వాతంత్రితపోయెను.

శ్రీకృ—స్వాతంత్రితచూపినయెడ నందఱనేలరక్షింపగూడదు.

భ—రక్షింపవచ్చు.

శ్రీకృ—సృష్టిక్రమము చెడును.

భ—కొందఱనేరక్షించు.

శ్రీకృ—వైషమ్యనైర్ఘృణ్యములు, అనగా పక్షపాతము, నిర్దయయుగలుగును.

భ—సృష్టినయాకార్యముగదా మరలసృష్టింపవచ్చును.

శ్రీకృ—ముక్తినొందినవారిని మరలసంసారమందు బెట్టుటేల.

భ—అన్నిలోకములు ముక్తిలోకములు చేయరాదా?

శ్రీకృ—ఇకనీవు ప్రశ్నముచేయుటేల.

భ—ఇదినీకులీలయా.

శ్రీకృ—ఇదివఱకొకసారి యడిగినావు.

భ—నీవు సరియైనబదులుమాటచెప్పవు. సృష్టికెప్పుడో మొదలుండునుగదా, యపుడుజీవునికి. కర్మమెట్లువచ్చినది.

శ్రీకృ—నీకుత్తరముచెప్పబడినది.

భ—నీయుత్తరములు న్యాయముగాలేవు. నీయిష్టమైనట్లు చెప్పుచున్నావు. చక్కఁగా సమాధానముచెప్పుటకు నీకుచేతగాదు. ఏమిమాట్లాడవు. తలవాంచిన్రేలగీతలు గీచినందునందున బ్రయోజనము లేదు. ఆలోచింపుచున్నంటివా.

శ్రీకృ—అవు నాలోచించుచున్నాను. చేతగాని సమాధానమువలన లాభములేదు. నీవిషమప్రశ్నములకు నీవంటిబుద్ధిమంతులూహించి బదులు చెప్పగలరు.

భ—నీవొక యైంద్రజాలికుడవు. సూత్రధారివియునై మాయతెరలో జీవులను బొమ్మలను సంసారమను సభలో లక్ష్మియను రాణి వైకుంఠమను సింహాసనమున బరివారమను సభికులతో గొలువైయుండ నాడించుచుంటివా, నారాయణాయనగా భక్తి లేదంటివి, భక్తియెట్టిది, నిన్ను బూజించుటెట్లు, నీవురక్షించుటెట్లు.

శ్రీకృ—అనేకప్రశ్నలడిగితివి. ప్రత్యుత్తరములు పరస్పరముబాధించునవి. బహువిషయములతో సంబంధించినవి. గ్రంథవిస్తరముగలవి. మిగులగష్టమైనవి. సాధారణులకు జెప్పనలవిగానివి. చెప్పెదనోపినకొలది సావధానముగవినుము.

భ—గీ. కడుపులో లేని ప్రేమదా గాగిలించి
కొన్న గలదె కడవలోని కూడు దనక
కడుపు నిండునే నీదు రక్షణము లేక
గుణములు ప్రకాశ మొందునే గుణనిధాన.

సెలవిమ్ము.

శ్రీకృ—ఒక్కొక యంశమెత్తి చెప్పెదను వినుము. భగవద్భక్తి, భాగవతభక్తి, పరోపకారమును బుణ్యసాధనములు. వీనికిధనము, విద్య, కులము ప్రధానములుగావు. ఇవిలేనివారును బుణ్యమార్జింపవచ్చును. ఇవికలిగి వానిమదములేక వీరాచరించు కార్యములు పుణ్యసాధనములగును.

భ—విద్యలేక జ్ఞానముగలుగదు. ధనములేక సాధనములేదు. కులములేక గౌరవములేదు.

శ్రీకృ—మదము గూడదని చెప్పుచున్నాను. గౌరవముగోరుటమదము. మదమహంకారమది యవిద్యాకార్యము. మాయలోబడినాడు. మాయదాటినవాడుగాని సంసారముదాటలేడు. చదువుకొనినవారు జ్ఞా

వముచ్చొచ్చినారు. ధనము లేనివారు ముక్తినొందినారు. ముక్తికోరువారికి
సంగముగూడదు. సత్సంగతి లెస్స. నిర్జనముగు నడవికిబోవచ్చును. నదుల
లోగుహలకి తనకుదొరికిన పూవులతో భగవంతుంబూజించి దొరికిన, కా
య, పండు, దుంప నైవేద్యము పెట్టి తానుదినవచ్చును. అడవివస్తువుక్ర
మముగ నలవాటగును. ఆహారము శరీరధారణకుగాని శరీరముబలుపున
కుగాదు. ఆయువున్నంతకాలము శరీరమునిలుపవలెను కావున నడవి
లోనుండవచ్చును. ధనమేల. మానమునకడ్డుగ నాకులు, చెట్లుపట్టలు గ
ట్టవచ్చును. శీతాతపవర్షాదులోర్వవలెను. ఉపచారములు పూలతోగా
ని నీళ్ళతోగాని చేయవచ్చును. సందర్భమైనన్ని చేయవచ్చును. తాను
జేయునుపచారాదులు తననాడుకభాషతో జెప్పవచ్చును. దేవునినామ
ములు తనకువచ్చినన్ని చెప్పవచ్చును. వర్ణాశ్రమోక్తధర్మము శ్రే
యము. ఇట్టిపూజవిద్యరానివాడైనను చేయవచ్చును. అక్కడదనప్రవ
ర్తనకుదప్ప కులముయొక్కప్రయోజనములేదు. అడవిలోనిజంతువుల
కు హింసచేయకుండుటే పరోపకారము. అడవిలోభక్తులెవరైన దట
స్థమైరేని యథోచితపూజచేయవచ్చును. భక్తుడింటనైననుండవచ్చును.
గ్రామవాసమువలన గామక్రోధాదులుగలుగును. తానెంత శాంతుడైన
ను బరులతో సంభాషణ సహవాసములవల్ల గోపముపరులుపుట్టింతురు.
స్త్రీలపొత్తుబొత్తుగగూడదు. అడవిలోనున్నను విశ్వామిత్రాదులు స్త్రీల
కులోగిపోయిరి. జనకాదులింటనుండి యేముక్తినొందినారు. గ్రామమం
దున్నను సాత్వికాహారము శ్రేయము. ఊరిలోనుండినపుడు పూజాద్ర
వ్యాదులు నాకాహారమునెట్లుదొరకునని భయపడనక్కఱలేదు. ఆభా
రము నీపై బెట్టుకొను. అదిసంపాదించియిచ్చుపనినాది. నాపూజసేయుభా
రమునీది. కాబట్టి దరిద్రుడు, విద్యరానివాడు పూజించుమార్గము చెప్పి
నాను. భక్తిప్రధానము. ద్రవ్యముగాదు. కొండంతదేవరకు గొండంత
పత్రి దెచ్చువాడుండడు. భక్తితో జేసినది యావంతయైనబదములనుంచిన
ది శిరమునదాల్తును. భక్తిలేక చేసినది మేరువంతయైనను దూరమున
బాఱద్రోయుదును. ఇఁకొకటి వినుము. ఒకగుడిలో గొందఱర్చకులో

కయర్చకుని మఱచివిడిచి తలుపునకు దాళము వేసిపోయిరి. మఱునాడాగుడిలోనున్న యర్చకుడీవలకురాపీలులేక ఒక పాలెపురుగు నూలు బట్టగనిచ్చె. ఒకచీమదెచ్చిన నూకగింజ నైవేద్యమిచ్చె. అర్చకునికి, జీమకు, పాలెపురుగునకు ముక్తినిచ్చితిని. ఇకనుదరిద్రుడు పరోపకారముచేయు విధము జెప్పెదను. బలి, శిబి, దధీచి, కర్ణాదులు తమహానికి వెఱవక యుపకారములుచేసినారు. "ఇదే లనకుమాలినధర్మము. మొనలు పెద్దబేరము" నంద్రు. పరులకష్టమునకోర్వనివారి దయాగుణమట్లుచేసెనది. అట్టిమహాత్ములుండుటరుదు. వారిశరీరములనిత్యములు. కీర్తి నిత్యము.

పాపపుణ్యములు కాయిక, వాచిక, మానసికములని మూడువిధములగును. బరువుమోసికొని పోవుచున్నవాని బరువు ఒకడుదింపినాడు. ఇదికాయికపుణ్యము ఒకడొకపిట్టను జంపుచున్నాడు. ఇంకొకడువద్దన్నాడు. వాచికపుణ్యము. ఒకడొకనికొకయుపకారముచేసెదనని తలచుట మానసికపుణ్యము. ఒకడొకనికి నుపకారముచేయుచుండగ జూచి సంతసించుటయును మానసికపుణ్యము. ఇంకను జెప్పెదవినుము. ఒక బాటసారి యెండవేళనొక చెరువుగట్టున గూర్చుండె. తర్వాత నింకొకడువచ్చెను. మూడవవాడొక బాలుడు వడిగా నడుచుచు బోవుచుండెను. మొదటిబాటసారి చూచి తండ్రీ యెండమిక్కిలి తీవ్రమైయున్నది. కొంచెము నీరుద్రాగి యీచెట్టుక్రిందకొంతసేపు విశ్రమింపుము. చల్లబడగానే యుద్దఱముపోదమనెను. రెండవవాడోరీకుఱ్ఱవాడా యిపుడు వెళ్ళితివా యెండలోవడకొట్టి పడిపోగలవు. నీకేమంతేమునిగిపోయినది. చాలురా గాడుపడగినదాక నిక్కడబడియుండుము. నీళ్ళుద్రాగిరమ్మనెను. ఇందు బాటసారులు చెప్పినవి మంచిమాటలే, అయినను మొదటివాని మాటలవలన సంతోషమును రెండవవాని మ్మాటలవలన సంకోచమును బాలునికి గలిగెను. ఇద్దఱు సొమ్ము వెచ్చపెట్టకయే మాటలమూలమున నుపకృతిచేసినారు. ఇట్లు దరిద్రులుపకారముచేయుటకవకాశమున్నది. కలియుగములోనున్న దానము [illegible] సువర్ణ దానము. అనగా సొమ్ము

చ్చుట మిక్కిలి కష్టము. అట్లిచ్చువారికి నేను నమస్కరింతును. అట్టి వారుండుట మిక్కిలియరుదు. ఇహలోభులయినవి చెప్పెదనువినుము. తన యింటికెవడైన నతిథివచ్చునేని వానినింటియరుగుపై గూర్చుండనిచ్చిన వానికాలికి దుమ్ము యింటిలోనికి వచ్చునంటుకొనిపోవునని దుఃఖింతురు. అట్టి వారుచేయునుపకారమేమియుండును. యముడు దబ్బిత్తువా ప్రాణమి చ్చెదవా యన్న ప్రాణమిచ్చెదననును. నరుడు బ్రతికియున్నంతకాల ము మృత్యువువెంటనంటియుండును. దేహమువిడువగానే నదియువిడు చును. వాడుకష్టపడిసంపాదించి మోసుకుపోతే బ్రతుకుపోవునని దాచిన ధన మొకదమ్మిడీయయిన గూడబోదు. ధర్మమొక్కటే విడువదు. పుణ్య పాపములుకూడబోవును. పుణ్యమున నూర్ధ్వలోకములు పాపమునధో లోకములువచ్చును. పుణ్యమనేకవిధములు, తోటలువేయించుట, చె రువులుత్రవ్వించుట, సత్రములుగట్టించుట, చలిపందిళ్ళుపెట్టించుట, పా ఠశాలలుంచుట మొదలయినవి. గో, భూ, హిరణ్య, కన్యా, విద్యా దానములుత్తమదానములు. అన్నదానము, జలదానము తత్కాలతృ ప్తినిచ్చునవి. ఎవని కేవస్తువు మిక్కిలి యక్కరయో యది రత్నదాన ము. దానములు, దేశకాలపాత్రములంబట్టి యనంతఫలదములగును. అయోగ్యులకిచ్చి రేని బూదిలోబోసిననేయివలెను చవుటిలోనాటినగిం జవలెను రిత్తయగును. అయినను దాతయొక్కయుద్దేశ్యముంబట్టి కొం తఫలమిచ్చును. పుణ్యక్షేత్రమందుగాని పుణ్యకాలమందుగాని తా నుద్దేశించిన ప్రతిగ్రహీత సన్నిధినిలేకుండెనేని యుద్దేశించి దాతప్రతి గ్రహీతపేరుచెప్పి తానుద్దేశించిన వస్తువుపేరుచెప్పి జలమందునీరు విడు వదగు. ప్రతిగ్రహీతవచ్చినపుడావస్తువీవచ్చును. దాననిరువురకును బ్ర త్యవాయములేదు.

ఇట్లు భగవంతుని దరిద్రుడు పూజించు ప్రకారమును బీదవాడు ప రోపకారముచేయురీతియు జెప్పబడెను. దేవుడు స్వతంత్రుడా, సృష్టి స్థితులకి లీలా, కర్మస్వతంత్రుడైనవాడాయను మొదలయిన ప్రశ్నము లడిగినావు. కొంతవరకు [illegible] చెప్పినాను. నీకు దృష్టి కాలేదు. ఇంకం

జెప్పెదనువిను. ఒకవస్తువుపుట్టవలెనన్న, దానికిగర్త. కారణద్రవ్యము పకరణములు నుండవలెనని యందఱకుం దెలియును. ఒకరోగికిద్దఱువైద్యులు, ఒకదేశమునకిద్దఱురాజులునుండుటగూడదు. అట్లె ప్రపంచమునకిద్దఱు కర్తలుండరు. భగవంతుఁడొక్కఁడె కర్త. చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు నిత్యములు. చిత్తు అనగా జీవులు. అచిత్తు అనగా మూలప్రకృతి, ఈశ్వరుడనగా దేవుడు, భగవంతుడు. మూలప్రకృతివల్ల బ్రకృతికలిగె. ప్రకృతికి నవస్థాభేదముచే బంగారమునకు, కుందనము, అపరంజి మొదలగుపేర్లు, గలిగినట్లు మాయ, ప్రధానము, అవ్యక్తము, అవిద్య మొదలగుపేరులేర్పడెను. అవిద్యవలన గర్మగలుగును. పుణ్యపాపములని కర్మ రెండువిధములు. కావున ప్రకృతికి అధీనమైనదికర్మ. అందునబట్టి కర్మస్వతంత్రమయినదిగాదు. ప్రపంచకార్యములవల్ల భగవంతునికి బ్రయోజనములేదు. ఒకపిల్లవాఁడిసుకతో బొమ్మరిల్లుకట్టి కొంతసేపాడి యూడకపాడుచేయును. అట్లె యీశ్వరుడూరకయె ప్రపంచము సృజించెను. అదిలీల. అదివఱకు జీవులు హైనమున మెఱుగుడు బురుగులంటెయున్నట్లు మూలప్రకృతిసంటియున్నారు. వారియందు దేవునికిదయగలిగి సృజించి నామరూపములుకలిగించినాడు. కర్మానుసారమున గాకయెక్కువూలు సృష్టించుట దయాకార్యము. కావున లీలగాదు. కర్మకార్యముగాదు.

ఒకగొప్పవర్తకుడొక పెద్దసంత పెట్టించినాడు. అందుమూడువిధముల సరకులుగలవు. కొన్ని మంచివి. కొన్నిమత్తుగలిగించునవి. కొన్ని మిశ్రమమైనవి. మంచివిప్రియము. రుచిలేదు. ఆరోగ్యమిచ్చును. చెడ్డవిరుచిగలవి. చౌక. జబ్బుచేయును. మిశ్రమము మిశ్రమఫలము. ఆసరుకులుగలచోట్ల వానిగుణాదులు దెలిపెడు ప్రకటనపత్రికలుగూడ నంటింపబడియుండెను. మఱియు నచ్చట నావర్తకునియొక్క యొక్కప్రతినిధిగూడగలడు. అతడాయావస్తువులగుణములుగూడ దెలుపుచుండును. కొందఱుజనులొక్కచోటనుండిదూరమునసున్న యొక పెద్దపట్టణమునకేగ బయలువెడలి సంతలోనికివచ్చిరి. ఎవరికిష్టమగువస్తువులువారు గొని

కేనిగి. అనంతనుండి పట్టణమునకుబోవుటకు సరకులుగలవోడ్లనుండిము మూడుత్రోవలుగలవు. మంచిమార్గము చల్లనినీడనిచ్చు చెట్లు, సువాసనతో గూడి చల్లనిగాలివచ్చుచీలు, అన్నసత్రములు, పానీయశాలలు, విశాలమయి సనున్నై, నునుపై, వెలుగుగలదైన మార్గముగలదై సుఖమును నానందము కలిగించునదయి గమ్యస్థానముచేర్చును. మూడవమార్గము. ఎండ, దుర్వాసనతో గూడిన వేడిగాలువు, అన్నోదకములు దొరకవు. ఇరుకు, మిట్టపల్లములుగలది, ముండ్లు, బెడ్డలు, రాళ్లు, గోతులు, గలది, సమ్మర్దమెక్కువగలది, కొంతదూరముపోయినపిమ్మట గొప్పచీకటిగలది. చివ్వర అగాధమైన సముద్రముగలది. అందుగూరముగబాధించు జంతువులనేకములుగలవు. రెండవదారి దీనికన్న కొంతతక్కువగా ఈగుణములుగలది. అక్కడక్కడసుఖలేశముగలుగును. తుదకు సముద్రమేగమ్యస్థానము. ఈమూడుమార్గములకు బరస్పరము రాకపోకలకు మార్గములుగలవు. అవిప్రక్కలనుండి యున్నవి. రెండవమూడవవిధమువస్తువులు గొనినవారు రోగులయినారు. కొందఱికి వైద్యుడు దొరకలేదు. కొందఱికి దొరికినాడు. కొందఱుబాగుపడినారు. కొందఱికిమందుపనిచేయలేదు. పైనచెప్పినసంగతికి వివరము. గొప్పవర్తకుడు దేవుడు. మాయాప్రపంచమే సంత. కరణకళేబరములతో సృజింపబడిన జీవులెజనులు. సాత్విక, రాజస తామసములను మూడుగుణములుమార్గములు, ప్రకటనపత్రికలు వేదశాస్త్రాదులు. వర్తకునిప్రతినిధిగురువు. వస్తువులు కొనితినుటయె కర్మ. రోగాదులు కర్మఫలము. వైద్యుడుదేవుడు. గమ్యస్థానముముక్తి. అగాధమైన సముద్రమునరకము. రెండవమార్గమునజెప్పిన స్వల్పసుఖాదులుస్వర్గాదులు.

ఈశ్వరుడు, నియంత, అనుమంత, ఉదాసీనుడు. చిదచిత్తులు ఈశ్వరునికధీనములు. చేతనుడనగా జీవాత్మకు జ్ఞాతృత్వకర్తృత్వములను నధికారములుగలవు వానినిబట్టి జ్ఞానేచ్ఛాప్రయత్నములను చైతన్యకార్యములుగలవు. వానినిబట్టి భోక్తృత్వముకలిగెను. ఇందువల్ల జే

వుడు స్వతంత్రుడాయె. ఆత్మపరమాత్మయను శబ్దములెట్లు భేదములో
వానిశక్తులును భేదములయియుండును. మాయాతిరోహితములై యుం
డుటచే నాత్మశక్తులు ప్రకాశింపవు. మాయయీశ్వరునికిబరతంత్రమై
యుండుటచే నీశ్వరశక్తులుప్రకాశించును. సాత్విక శాస్త్రాదులునేర్చి దైవ
భక్తి గలిగి సాత్వికమార్గమున బోయినవారు ముక్తినిబొందిరి. మంచి
కార్యముచేయువానికి నూతమిచ్చినట్లుభగవంతుడనుమతి యిచ్చినాడు.
వీరుముక్తులనబడుదురు. రెండవదగు రాజసమార్గమున బోయినవారు
రాజసశాస్త్రాదులువిని పుణ్యపాపరూపకర్మములొనర్చి స్వర్గనరకాదు
లొందినారు. మూడవదగు తామసమార్గమున బోయినవారు తామస
శాస్త్రాదులువినిపాపమొనర్చి నరకమున బడినారు. రెండు, మూడుఅన
గారాజస తామసమార్గవర్తులు కర్మానుసారముగా ఫలించినారు.
కర్మస్వతంత్రమైనది. ఈశ్వరుడుదాసీనుడయినాడు భక్తియుకర్మమె
కావున సాత్వికులు ముక్తినొందుటకును భగవంతుడు దాసీనుడయి యు
న్నాడని యేలచెప్పకూడదని శంకగలుగును. మంచిపనికి సహాయుడై
నాడు. కనుక అనుమంతయని యిక్కడసమాధానము. ఇకను రోగుల
వైద్యవిషయముచెప్పవలెను. వైద్యుడు దేవుడనిచెప్పబడెను. వైద్యుడు
దొరకలేదనుట దేవునిదలపలేదనుట. కొందఱికి గుదిరినది. వారుతలచి
నారు. తలచినవారికిని గుదురదాయెను రోగము. దేవుడుదాసీనుడై యు
న్నాడు. మఱియు మహాపాపులను రక్షించుట, మంచిమార్గమునను న్న
వారిని చెడ్డమార్గమునకు దిప్పుటయు భగవంతునికిగలదు. అదిదయాస్వ
తంత్రతలనుబట్టి కలిగినది. దానికేమనిప్రశ్నింపబనిలేదు. ఇంకను ఈ
విషయముక్రిందనువచ్చును.జీవులుప్రకృతిగుణములలోబ్రవేశించువఱకు
స్వతంత్రులు, తర్వాత నవిద్యనుబట్టి చేసినకర్మస్వతంత్రముగలదగును.
కర్మననుసరించి వీరికిజన్మముగలుగుచుండును. కావున గర్మమనాదియని
చెప్పబడెను. మూడుమార్గములవెళ్ళినజీవులను వారువారుకొన్న వస్తువు
లగుణములు కలిగినవి. అదియెగదా కర్మదాసనుబట్టి, సృష్టి, సృష్టివెను

కప్రళయము వచ్చుచుండును. బ్రహ్మకొక్కగడియయయ్యెనేని మనుష్య మానమున పదునేను కోట్ల సంవత్సరములగును. బ్రహ్మకు దనమానమున నూఱేండ్లాయువు. అట్టిబ్రహ్మలు భగవంతుని రెప్పపాటుకాలములో ననేకులుపుట్టుచు జచ్చుచుందురు. ఆకాలమును మనుష్యమానమునకు మార్చి యెన్నియేండ్లగునో చెప్పగలవా, కావున సృష్టియనాదియని చెప్పబడియె. చెట్టుముందా విత్తుముందా యన్ననుత్తరమురాదు. విత్తనము భగవంతుడు సృజించినాడు. సాత్వికమార్గవర్తులు నిరంతరభగవద్ధ్యానాదులుగలిగియున్నారు. వారికిభగవద్భక్తిసాహాయ్యము. కావున భగవంతుని స్వాతంత్ర్యము పోలేదు. బండిలాగు నెద్దుతిన్నగా దారినడుచుచున్నది. బండివాడున్నాడు. చేయుపనిలేదు. రాజసమార్గవర్తులలో భగవంతుని అప్పుడప్పుడు, దలచినవారు కొందఱు, ఒక్కమారుదలచినవారు కొందఱుగలరు. వారుక్రమక్రమముగా జన్మమునెత్తి సాత్వికమార్గములోనికి రాగలరు. ఒకమారైనను దేవునిదలపనివారు తామసమార్గవర్తులు. సంసారమునిత్యమని కళత్రపుత్రమిత్రగృహక్షేత్ర ధనధాన్యాదులందు దీర్ఘచింతగలిగి లేశమాత్రము ఫలముకోరక సంసారమార్గమున బడిపోవుదు, గష్టములనెడుముండ్లు, ఎండ, చీకటి మొదలగునవిదాటుచు సముద్రములోబడి మెరకదొరుకునను నాసతో బోవుచు గాఢమగు నరకమనెడి యగాధ సముద్రములో బడి మునిగిపోదురు. భగవంతుడు దాసీనుడై యున్నపుడు జీవులుస్వతంత్రులయి కర్మచేసినారు. కర్మస్వతంత్రమయి ఫలమిచ్చినది. కర్మస్వతంత్రమయి జీవులను పాడుచేసినను, జీవుడుస్వతంత్రుడయి చెడిపోయినను భగవంతుడూరకుండలేడు. స్వతంత్రుడగురాజు తనప్రజలనుగాని తనయుద్యోగీయులనుగాని శిక్షింపరక్షింప సమర్థుడు. స్వతంత్రుడయి నిరపరాధిని శిక్షింపవచ్చును. దయగలిగి సాపరాధునిరక్షింపవచ్చును. కేవలముకూరముగా నున్నంగసనుడనియు దయగానున్న జేతగానివాడనియు జనులందురు. భగవంతుడట్లుగాదు. నియమములననుసరించి యుండును. సూ

యయుతని కార్యములకు బ్రిధానపరికరము. కాబట్టి మాయాశక్తి జీవుల
ను లోఁగొని సంసారమునవర్తింపజేసినది. ఈజీవులే బద్ధులనబడుదురు.

భ—మాయాప్రపంచమేల చేసినావు.

శ్రీకృ—నాయిష్టము.

భ—నీవుచేయదలచియే చేసినావు.

శ్రీకృ—కాదాత్మచైతన్య కార్యములలో స్వతంత్రుఁడు.

భ—నిన్నుదలపగా రక్షించినావు. వానికర్మమె వానిరక్షించినది. నీయుపకారమేమియున్నది. నిన్నుదలచి యారంభించి కష్టపడిచేసిన కార్యముసాగనియ్యవు. అనుకోని కార్యము జేయుదువు. చెడ్డకార్యమైనను నీవుచేసినది తలచినది మంచిదగును. నీకిష్టములేనిది చెడ్డదగును.

శ్రీకృ—నన్ను దలచుటచేత నే రక్షింపలేదు. నారక్షణప్రతిఫలముఁ గోరినదిగాదు. ఎన్నఁడు దలపనివాఁడు, ఒకమారుదలచినవాఁడు, అపుడపుడు దలచువాఁడు, ఎపుడుదలచువాఁడునున్నారు. అందఱనొక్కతీరుగా జూడదగునా, న్యాయమా, నన్ను నమ్మరురా, వారువారుపడ్డశ్రమ వృథగాదా.

భ—అవును.

శ్రీకృ—ఇంకొక విశేషముగలదు. అసూయలేనివాఁడయి పరుల మేలోర్చిన నీవంటిభక్తుఁడుండఁటే రక్షణమిప్పికొన్నను లోకమొప్పదు.

శ్లో. లోకయాత్రా భయంలజ్జా, దాక్షిణ్యం ధర్మశీలతా
పంచయస్యనవిద్యంతేన కు, ర్యాత్తేనసంగతిం.

శ్రీకృ—ఇంకొక విశేషముగలదు. రామానుజుఁడు కాంచీతీర్థములో నారాయణమంత్రము జనసంఘములో జెప్పినాఁడు. అతఁడట్లు చెప్పకూడదు. భక్తులమాట చెల్లింపవలెనుగాన విన్నవారికి మోక్షమిచ్చినాను. ఒకఁడు ననుదలపలేదు. సముద్రమునమునిగిపోయినాఁడు. దయవచ్చినది. రక్షించినాను, దయలేదు. చచ్చిపోయినాఁడు.

భ—ఏలనయుగలిగెనది.

శ్రీకృ—నేను స్వతంత్రుడను. రాజు రక్షించినను శిక్షించినను జనులడుగగలరా. రాజుకంటె గొప్పవాడనుగాన. అది కేవలమేదియన శిశువు తప్పటడుగులు వేయునపుడు కేలూతదొరికెనేని మఱి రెండడుగులు వేయును. అదికొన్నాళ్ళలనాటగునేని యట్లు గట్టిపడి బాగుగ నడుచును. అట్లు నాయందు కొంచెము భక్తిగలిగినవానికి క్రమముగా జన్మములందు భక్తివృద్ధిబొందింతును. ఇదియె యనుమంత్రత్వము. దయాకార్యము.

భ—నీనామముచ్చరించినను లేకున్నను రక్షించినావు. విడిచినావు. ఒకమారుచ్చరించుటచేతనే యనేకజన్మములపాపములు పోవును. కష్టములుగట్టెక్కును. మేలుకనులబడును. నామమెంత పాపము పోగొట్టునో యంత పాపము నరుడు చేయజాలడని నీనామమహాత్మ్యము చెప్పుచున్నది. అంతఫలము గనుపించుటలేదు.

శ్రీకృ—అవును. నామమునకు మహిమనన్నుబట్టి కలిగినది. ఒకప్పుడు వ్యర్థమైనదగును. బాణము పదునుగలదైనను బాలుడేసినది నాటదు. లేమొంకసస్యఫలాదులను పండజేయలేదు. కొద్దిమందు గొప్పరోగమును మాన్పలేదు. కావున నామమనుష్ఠాతనుబట్టి ఫలమిచ్చును. విశ్వామిత్రుని తపోమహిమ త్రిశంకునికి స్వర్గమిప్పించినది. ప్రతిసృష్టి చేయించినది. వసిష్ఠుని గెల్పించలేదు. హరిశ్చంద్రునసత్యమాడింపజాలదయ్యె. కౌశికుడను బ్రాహ్మణుని కోపదృష్టి కొక్కెరం జంపగలిగినది. పతివ్రత నేమియు జేయలేకపోయెను. హరిశ్చంద్రుని చేతిలోనికత్తి చంద్రమతిని జంపలేక పైగా నామె మెడకు హారమయ్యెను. కత్తి పదును పోయినదా హరిశ్చంద్రుని భుజాబలము పోయినదా మహిమపోయినదా ఏదియుగాదు. చంద్రమతీదేవి పతివ్రతాత్వమహిమ వీనినన్నిటిని మించినది.

భ—అయితే నీనామస్మరణకీర్తనాదులకు మహత్తుగలదని చెప్పు ప్రమాణములకేమిగతి.

శ్రీకృ—రుచికొఱకు.

భ—అబద్ధాలాడినావు.

శ్రీకృ—అవును. కాదు. రెండుచెప్పెదవినుము. నానామకీర్తనా దులవలన గొందఱికి ఫలముగలిగినది. కొందఱికిగలుగలేదు. అందునబట్టి మహాత్మ్యసత్యాసత్యములు గలదైనది. ఒకజన్మమున కొంతరుచిగలిగనేని తర్వాతిజన్మములలో వాసనబట్టి రుచిగలుగును. అదిక్రమముగా నధికమై ఫలమిచ్చును. సరకుమంచిదైనను వర్తకుడు నమ్మకమైనవాడయినను లోకులకు సరకునమ్మకముండదు. నమ్మినవానికినమ్మకమే యిచ్చినది. ప్రవేశముగలుగుటకు ఫలాధిక్యముచెప్పబడెను. క్రమముగా నట్లుకనబడినది. నీవడిగినప్రశ్నములకన్నిటికినుత్తరములీయబడినవి. సారాంశముచెప్పెద.

భగవంతుడు—కారణత్వంనియంతృత్వంసుహృత్త్వంస్వామితాహరేః
వాత్సల్యమితిపంచైతేకంఠోక్తాఇహాసద్గుణాః॥

జగత్కారణము, నియంత, సుహృదుడు, స్వామి, వత్సలుడు, అట్టిదేవుడు, జీవులు, మూలప్రకృతినిత్యము. ప్రపంచముప్రవాహమువలె నిత్యము. కర్మమనాది, ప్రపంచమనాది, జీవాత్మ యస్వతంత్రుడు. చైతన్యకార్యముంబట్టి స్వతంత్రుడు. భగవంతుడు దాసీనుడైనవుడు కర్మస్వతంత్రమైనదగును. భగవంతుడనుమంతయగుటకుగాని యుదాసీనుడగుటకుగాని దయచూపుటకుగాని స్వతంత్రుడుగాననిచ్ఛాచేసగును. ప్రపంచమువలన భగవంతునికి బ్రయోజనములేదు, గాన సృష్ట్యాదులు లీల. నియమమునననుసరించి యుండునుగాన నిచ్ఛగాని లీలగాని యనగూడదు. ఈప్రపంచస్థితిచూడ నాశ్చర్యముగుంగాన నింద్రజాలమువలెనుండును. జీవులుపుట్టుచు పెరుగుచు సుఖదుఃఖములనుభవించుచు, చచ్చుచు నుండుట నాటకమువలెనున్నది. కావున నోభక్తుడా, నీవడిగినప్రశ్నములు, కఠినములు, పరస్పరబాధకములు, విస్తరించిచెప్పదగినవి, సామాన్యులు చెప్పలేనివి యని చెప్పితిని. ఇక గావలసియంశములోనికి

వర్తము. శాస్త్రమపారము, తెలియవలసినది చాలనున్నది. కాలమల్పము. విఘ్నములు మెండు. హంసలు నీళ్ళలోగలసిన పాలను వేఱుపఱచి నట్లు సారముగ్రహింపదగును. శరదృతువున విమలసలిలపానమున, హేమంతమున భుజించుటవలన, శిశిరర్తువున వనితాభోగమునను, వసంతమున మజ్జనమువలన, గ్రీష్మముననిద్రవలన, వర్షాకాలమున దిరుగకుండుటవలన మనుజులుజీవింతురు. అట్టివర్షాకాలముగడుపుటకు సంవత్సరములో నెనిమిదినెలలు, రాత్రిగడపుటకు బగలొకపూట, ముసలితనము గడపుటకు యౌవనమున, బరలోకముగలుగుటకీజన్మమున బురుషుడు యత్నింపవలయు.

శ్రీకృ—ధర్మార్థకామమోక్షములని పురుషార్థములు నాలుగు. ఇన్నిటికి సాధనముశరీరము. అదిపాంచభౌతికము. షడ్వికారయుక్తము, సప్తధాతువులు, నవరంధ్రములు, ద్వాదశమలములుగలిగి యస్థిరమైరోతపుట్టించునదయి యుండును. కావున విరక్తినొందదగును. ఇక బురుషార్థసాధనమెట్లన్న, శరీరమందాత్మ' పరమాత్మ, పుణ్యతీర్థములు, మండలములు, దేవత, లగ్నులు, భూమియందున్నట్లున్నవి. వానింగనుంగొనిన సమస్తపుణ్యఫలములు గలుగును, దివ్యజ్ఞానము, దివ్యశరీరము కలుగును.

భ—వానింజెప్పుము.

శ్రీకృ—ఆత్మశరీరములో సంయోగమొందుటయెపుట్టుక, వియోగముమరణము. శరీరమందాత్మ యాత్మయందుబరమాత్మయుగలదు. పరమాత్మ నాభికిబైన హృత్పద్మమధ్యమునసీలమేఘమునడిమిమెఱుపువలె నివ్వరిముల్లంతపరిమాణముగలదై యనగా బరమాణురూపమున జ్యోతిరూపమై వెలుగుచుండును.అందువలననే పరమాత్మకుబరంజ్యోతియను పేరుగలదు. నాసికకు గుడివైపున, పింగళ, యెడమవైపున, ఇడ, యను నాడులుగలవు. ఈ రెండునాడులకు నడుమ సుషుమ్న యను మూడవనాడిగలదు. ఈనాడులవాయువ్రసంగు భంచభూతతత్త్వములు తిరుగుచుం

డును. వానిగతులంబట్టి జీవుని శుభాశుభఫలములు చెప్పనగును. దేహ
మున మండలములు నాలుగుగలవు. ౧ జిహ్వాగ్రమందరుంధతి, ౨ నా
సాగ్రముధ్రువుడు, ౩ భ్రూమధ్యమువిష్ణువు, ౪ భ్రూద్వయము మాతృ
మండలము. వీనింగననివాడేడుదినములలో మృతినొందును. భూమియం
దు మూడుకోట్ల యేబదిలక్షలు పుణ్యతీర్థములుగలవు. అవిశరీరమున
నున్నవి. పంచాగ్నులుగలవు. ౧ భ్రూమధ్యమున జ్ఞానాగ్ని, ౨ కనుల
గ్రోధాగ్ని, ౩ హృదయమునశీతాగ్ని, ౪ జఠరమున జఠరాగ్ని, ౫ కా
ళ్ళ, కాలాగ్నియుగలవు. మఱియు జ్ఞానభక్తి వైరాగ్యములు శరీమునగ
లవు. జ్ఞానమనదెలివి, కన్నులనున్నది. వైరాగ్యము, సన్నముగుట గాన
నడుముననున్నది. భజింపబడినదిభక్తి. స్త్రీనిజూచినపుడు దృష్టిస్తనము
లందుండును. కావున భక్తిస్తనములనబడెను. స్త్రీవర్ణనలోగవులుకను
లు, చనులు, నడుమువర్ణింతురు. అదిజ్ఞానులు, జ్ఞాన,భక్తి, వైరాగ్యము
లుగా భావింతురు. ధూర్తులు స్త్రీపరముగనర్థముచేయుదురు. నీవునన్ను
గూడ స్త్రీలోలుడవనుచు, జనులుపట్టికొంటివి, పోకముడివిప్పితివనుచు,
దన్నులుదింటివనుచు నెగతాళిసేసితివి. ఆయాభక్తులు కవులువారికిగలి
గిన రసమందభిరుచినిబట్టి యధ్యవసాయముగలిగివర్ణించినారు. ఆహా
ర, నిద్రా. మైధునభయములు, మృగములకు మనుష్యులకుసమము, జ్ఞా
నము మనుష్యునికెక్కువ. అంతకంటెనెక్కువవాడగు భగవంతునికి
గ్రామ్యధర్మాసక్తిగలిగినదని భావించుట మిక్కిలి యవివేకము. మహా
త్ములశక్తియల్పులుగనుగొనలేరు. పృథువు, ఋషభుడు, భరతుడు సం
సారమువిడిచి యవధూతలయి తిరుగునపుడు వారింగనిదుర్జనులపహసిం
చినారు. బాలురుమ్మివేసి దుమ్మువోసి చప్పట్లుగొట్టిరి. వారివేషములు
న్మత్తములవలెను,పిశాచావిష్టములవలెను, గనుపడినవి. వారింజూచిభక్తు
లు భక్తిని, జ్ఞానులు జ్ఞానమును, విరక్తులు వైరాగ్యమును గ్రహించిరి.
ఎవరిశక్తికి దగినట్లు వారుగ్రహించిరి

శరీరమున నేడుచక్రములుగలవు.

	పేరు.	చోటు.	రేకుల సంఖ్య.	వర్ణములు.	అధి దేవత.	ఆకృతి.	రంగు.	నాదము,	హంసలు.	శక్తులు ధర్మములు.	భూతములు.
1	ఆధారము.	ఆసనము.	4	వశషస	గణపతి.	అర్ధచంద్ర.	కుంకుమ	కింకిణి.	600	క్రియా, సద్భక్తి.	భూమి.
2	స్వాధిష్ఠానము.	మేహనము.	6	బభమ యరల	బ్రహ్మ.	త్రికోణము.	విద్యుత్.	వీణ.	6000	జ్ఞానము వైష్ణికభక్తి.	నీరు.
3	మణిపూరకము.	నాభి.	10	డఢణతథ దధనపఫ	విష్ణువు	షట్కోణము.	శ్యామలము	వేణు.	6000	ఇచ్ఛ అనన్యధానభక్తి.	(అగ్ని) తేజము.
4	అనాహతము.	హృదయము.	12	కఖగఘఙచ ఛజఝఞట ఠ	రుద్రుడు.	వర్తులము,	హేమము.	శంఖ.	6000	ఆదిశక్తి ధ్యానభక్తి.	వాయువు.
5	విశుద్ధము.	తాలువులు.	16	అఆఇఈఉఊ ఋౠఌౡఏఐ ఓఔఅంఅః	ఈశ్వరుడు.	వర్తులము.	స్ఫటికము.	మేఘము.	1000	పరాశక్తి ఆనందభక్తి.	ఆకాశము.

6	ఆజ్ఞ	నిటలము.	2	హంసః	సదాశివుడు	త్రివేణీ సంగమము.	మాణిక్యము	సముద్రము.	1000	సమరస భక్తి.	మహాతత్త్వము.
7	సహస్రారము.	మూర్ధము,	1000	ఓంకారము.	గురువు.	అమృత కలశము.	చిత్రవర్ణము	ఝుంకారము.	1000	ఆత్మశక్తి పరభక్తి.	సచ్చిదానందము.

ఇక నాత్మ లక్షణములు చెప్పబడును. ఆత్మ యిరువది యైదవతత్త్వము. అది దేహేంద్రియాదులకు వేరై, నిత్యమై, యానందమై, యణువై యవ్యక్తమై, యచింత్యమై, నిర్వికారమై, జ్ఞానాశ్రయమై, యీశ్వరునికి నియామ్యమై, ధరించదగినదై, శేషమై యుండును. బ్రహ్మాది స్తంబపర్యంతంబు నాత్మస్వరూప మొక్కటియె. ఆత్మకు జ్ఞాతృత్వకర్తృత్వములంబట్టి జ్ఞానేచ్ఛాప్రయత్నములను చైతన్య కార్యములు గలవు. క్షేత్రజ్ఞశక్తి యొకటి గలదు. అది యప్రాకృతబంధరూపము. క్రిమి కీటకతరంగ సరీసృప పక్షిమృగ పశుమనుష్య దేవ బ్రహ్మములందు గ్రమంబుగ నెక్కుడై యుండును. చైతన్యకార్యక్షేత్రజ్ఞశక్తులం బట్టి యాత్మ స్వతంత్రమై పరమాత్మకు బరతంత్రమై యుండును. భగవంతుడు దాసీనుడయినపుడు ప్రకృతిరంగరంగ భాగమగు నవిద్యవలన బుట్టిన కర్మ స్వతంత్రమగును. ఈశ్వరుడనుమంతయైనపుడు కర్మ యీశ్వరునికి బరతంత్రమగును. పురుషులందఱు స్వతంత్రులై సములై వర్తించునపుడు ధర్మహానియగునని వర్ణములు, ఆశ్రమములు పర్పరచెను. వర్ణాశ్రమ ధర్మములు దెలుపుటకు వ్యాసాదులను సృజించి వేదశాస్త్ర పురాణాదులు చేయించెను. ఇవి పరస్పరవిరుద్ధములై సమాధానము చెప్పుటకు, సాధ్యముగాకయున్నవి. అట్లని యవి యప్రమాణములన రాదు. గ్రంథములు సమగ్రముగ దొరకకను, దొరికినవన్ని చూడకను, చూచినవాని యథార్థతత్త్వము దెలిసికొనకను గురువులు తృప్తికరముగ సమాధానము చెప్ప లేక

న్నారు. చెప్ప గలిగినపుడన్నియు బ్రమాణములేయగును. ఎన్ని చెప్పినను దెలియని మూర్ఖులు కొందఱున్నారు. వర్ణాశ్రిమ ధర్మముల కేర్పర్చబడిన శాస్త్రములంబట్టి చేయుపనులకుసాధనములుగకర్మ, జ్ఞానభక్తులుగల్పింపబడినవి. కర్మనుదెలిసి కొనుట జ్ఞానము. జ్ఞానమువలన ననుష్ఠింపబడునది కర్మ. ఏకేశ్వరునిగాని యనేకేశ్వరులగాని సగుణముగా నొండె నిర్గుణముగా నొండె నుపాసించుటభక్తి, జ్ఞానమువలన ననుష్ఠించుకర్మలోనేభక్తియున్నది. అది పేరిమతోను, శ్రద్ధతోను జేయుటచే వేఱని చెప్పియున్నారు. అందునబట్టి భక్తికి నేఱుగా సంగములు గలిగినవి. జ్ఞానముం జెప్పువారు బ్రాహ్మణులు, కష్టమెక్కుడ గలిగించి యధికారమెక్కువయిచ్చి గునుపదమిచ్చినందున బ్రాహ్మణులెక్కువయినారు. తమయధికారము నిల్పుకోలేనివారు బ్రాహ్మణులుగారు. అధమవర్ణుడుత్తమవర్ణాచారముచేసినను ఉత్తమవర్ణుడుగాడు. ఉత్తమవర్ణుడధమవర్ణాచారమాచరించెనేని యధమవర్ణుడగును. ఈశ్వరుడున్నాడు. అతడుస్వతంత్రుడని చెప్పువేదశాస్త్రములే ప్రమాణములు. జ్ఞానము, వేదశాస్త్రిదులవలనను, జ్ఞానులవలనను, ఆచారమువలనను దెలిసికొనదగును. భక్తికెనిమిది యంగములు. ౧ భక్తులయందువాత్సల్యము. ౨ ఒకరుచేయు పూజకుసంతోషించుట. ౩ తానుపూజచేయుట. ౪ డంభములేకుండుట. ౫ శ్రివణము. ౬ గద్గదకంఠము. ౭ పులకాంకురము. ౮ ఆనందబాష్పము. ఇవియుమఱియు, నన్నుపుడు గీర్తించుట, తలచుట, ధ్యానించుట, నాదూషణవిని సహింపలేకుండుట, నేనుగష్టపడినట్లుగాని, నీచవేషము వేసినట్లుగాని చెప్పుకథలువిన్నను జదివినను సహింపలేకుండుట, ఇవి భక్తిలక్షణములు. ఇవిగలవాడు మ్లేచ్ఛుడైనను బ్రాహ్మణుడే. లేనివాడు బ్రాహ్మణుడైనను మ్లేచ్ఛుడే. "భక్తిరష్టవిధాహ్యేషా యస్మిన్ మ్లేచ్ఛేపివర్తతే, సవిప్రేంద్రో మునిశ్శ్రీమాన్ సయాతస్సచపండితః, తస్మైదేయంతతోగ్రాహ్యం సచపూజ్యోయథాహ్యహం.

తత్త్వములిరువదినాలుగు.

పృథ్వి.	అప్పు.	తేజస్సు.	వాయువు.	ఆకాశము.	ఉపస్థ.	పాయువు.	పాదములు.	పాణి.	వాక్కు.	ఘ్రాణము.	జిహ్వ.	చక్షుస్సు.	త్వక్కు.	శ్రోత్రము.	గంధము.	రసము.	రూపము.	స్పర్శము.	శబ్దము.	మనస్సు.	అహంకారము.	మహత్తు.	ప్రకృతి.	ఆత్మ.	ఈశ్వరుడు.
క	ఖ	గ	ఘ	ఙ	చ	ఛ	జ	ఝ	ఞ	ట	ఠ	డ	ఢ	ణ	త	థ	ద	ధ	న	ప	ఫ	బ	భ	మ	[illegible]
౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨	౧౩	౧౪	౧౫	౧౬	౧౭	౧౮	౧౯	౨౦	౨౧	౨౨	౨౩	౨౪	౨౫	౨౬
పంచభూతములు.					కర్మేంద్రియములు.					జ్ఞానేంద్రియములు.					విషయములు.										

ప్రకృతివలనగలిగిన తత్త్వములవలన బ్రపంచమేర్పడినది. దీనియందు లోకములుండును, లోకములుగలది, బ్రహ్మాండమనబడును. లోకములు మీదనేడును క్రిందనేడునుండును. నడుమ భూలోకముండును. అందుద్వీపములు నదులు సముద్రములు పర్వతములు మొదలగునవిగలవు. బ్రహ్మాండమునకు జలాదిసప్తావరణములుండును. అదియొకటికొకటి పదింతలుండును. బ్రహ్మాండములనేకములుగలవు. అన్నియుభగవంతుడు సృజించును. భగవంతుడు, దేవుడు, పరంధామము, పరబ్రహ్మ, పరతత్త్వము, పరమాత్మ యిత్యాది నామములు సగుణనిర్గుణోపాసకులకు సమానము. సగుణోపాసకులు, విష్ణువు, శివుడు, సూర్యుడు, శక్తి, మొదలగు రూపములచే నుపాసింతురు. నారాయణుడు పరతత్త్వమనునది

వైష్ణవమతమని విశిష్టాద్వైతమనియందురు. పైనజెప్పిన బ్రహ్మాండమందు భూలోకమునడుమనుండును. అందు జంబూద్వీపములో భారతవర్షము కర్మభూమి. అందొనర్చినపుణ్యాపాపములు తక్కినదీవులలో జేయబడినవానికంటె నెక్కువఫలమిచ్చును. ప్రధానతత్త్వములు మూడు. చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు. చిత్తు, అనగా జీవాత్మలు, వారుమూడువిధములనుందురు. నిత్యులు, ఎపుడు వైకుంఠమందుండువారు. ముక్తులు, సంతలోవస్తువులుగొనితిని సాత్వికమార్గమునబోయినవారు. బద్ధులు, రాజసతామసమార్గములబోయిసంసారములోనున్నవారు. అచిత్తు, మూలప్రకృతి, దానివలన బ్రకృతికలిగినదిఅదిమాయాదిబహునామములు గలిగియున్నది. అచిత్తుమూడువిధములు.

౧. శుద్ధసత్త్వము. వైకుంఠము. ముక్తిస్థానము. అన్ని లోకములకు బైనున్నది. స్వయంప్రకాశము. నిత్యమైయుండునది.

౨. మిశ్రసత్త్వము. ప్రకృతి.

౩. సత్త్వశూన్యము. కాలము.

౧. ఈశ్వరుడైదువిధములు. పరవాసుదేవుడు. వైకుంఠమందుండును. శ్రీభూనీళాదిభార్యలు అనంతగరుడ విష్వక్సేనాది నిత్యసూరులు పరిచరులు, పరిచారికలు దివ్యాభరణములు, దివ్యాయుధములును గలిగియుండును.

౨. వ్యూహవాసుదేవుడు. సృష్టిస్థితిలయముల జేయుచు వ్యూహమునకు ముఖ్యుడై క్షీరాబ్ధియందునుండుమూర్తి.

౩. విభవము. మత్స్యాద్యవతారమూర్తులు.

౪. అంతర్యామి. సకలచరాచరములయందుండుమూర్తి. ఇతడు యోగులయందునంగుష్ఠమాత్రమూర్తియై యుండును.

౫. అర్చామూర్తి, దేవాలయములందు, గృహములయందు విగ్రహాదులయందుండుమూర్తి. సకలఫలములనిచ్చును.

ఆజీవమూర్తి, ఆచార్యుడు, అతడగురువు, ఉపదేష్ట. జగత్కారణమునేనే. రక్షకుడనునేనే. మోక్షమిచ్చెడువాడనునేనే. "మోక్షమి

చ్ఛేజ్జనార్దనాత్ " మరణమనగా నాత్మశరీరమును విడిచిపోవుట. మోక్షమనగా మరలజన్మములేకుండ నాలోకమునకువచ్చి యక్కడనన్నుగొల్చుచుండుట నన్నుగొల్చుటకు నాయందుభక్తికలుగుట మహాదుర్లభము "శ్లో॥ జన్మాంతరసహస్రేషు, తపోజ్ఞానసమాధిభిః। నరాణాం క్షీణపాపానాంకృష్ణే.భక్తిఃప్రజాయతే॥ నాథన్యఃకేశవంప్రాప్తి, నాథన్యోర్చయితిప్రభుం, నమత్యధన్యోనహాం, నాథన్యోవేత్తిమాధవం॥ కోటింత్యక్త్వాహరింయజేత్ ॥ మోక్షమొందుటకు ప్రపత్తియను మఱియొకయుపాయముగలదు. ప్రపత్తియనగా జీవుడు తనబరువంతయు నాపైనిబెట్టి తానునిర్భరుడయియుండుట. దానికేశరణుజొచ్చుట, న్యాసమని పర్యాయనామములుగలవు. ప్రపత్తిచేయుటకు నియమములులేవు. చేసినతర్వాతగొన్నిగలవు. సమస్తవర్ణముల పురుషులు స్త్రీలు శరణుబొందవచ్చును. కాల, దేశ, శుచిత్వాదినియమములులేవు. ద్రౌపదిరజస్వలయైయుండికదా శరణొందినది. ఎట్టిసమయమైన నెట్టియవస్థయైన శరణొందవచ్చును. విణ్మూత్రసంబంధమైనరోగి బాధకలిగినపుడు రామా, కృష్ణ, నారాయణా, యన్నాడాలేదా. శరణొందుటకు శరణాగతి మంత్రమొకటిగలదు. లక్ష్మీనిశిష్టుడనగు నాపాదములు గొలుతునని జీవుడనుట దానియర్థము. అదియుపదేశమొందవలెను. సద్గురువుగావలెను. కులధనవిద్యలు గలిగి యామదములేనివాడు సద్గురువు. ఉపదేశమొంది దానియర్థము తెలిసికొని వాచికముగాగాని మానసికముగాగాని స్మరించుచుండుట. మానసికముత్తమము. ఇదియె యనుష్ఠానము. జపముజేయనక్కఱలేదు. అంగన్యాసాదులక్కఱలేదు. మదముగూడదు. జ్ఞానియై యాశలేనివాడై యుండవలయును అట్టిగురువుత్తమజాతిలో దొరకనియెడల నధమజాతివాడు పనికివచ్చును. బ్రతుకస్థిరము. ముందుక్షణమునమ్మకములేదు. మంచికార్యము వేగముచేయవలెను. యజ్ఞమందు క్రియాలోపమువలన బ్రహ్మరక్షస్త్వమొందిన బ్రాహ్మణునికి గైశికనను నొకచండాలుడు తనపుణ్యఫలము దారవోసెను. శ్రీవైష్ణవమతోద్ధారకుడు రామానుజుడు తనకాచార్యుడగు కాంచీపూర్ణుని ఘంటిలి

ఓనుటకు బ్రియత్నించెను. బ్రహ్మానందు దొరశిరమొదల రాజనోద్ధవే
దాభ్యాసముచేయవచ్చునని మనువుచెప్పినాడు. గుణమ్ముప్రధానముగాని
జ్ఞానికి కులముప్రధానముగాదు. "భక్తిర్గష్టవిధా" అను శ్లోకము.
"భక్తిలక్షణముదగ్గఱ" చూడు. స్మరించుటకు కీర్తించుటకు శుచి
త్వాదిని యమములక్కఱలేదు. అందువల్లనే జపమునిషేధింపబడెను.
మంత్రోపదేశమొందుటకు స్నానముచేయవలెను. తక్కిన దేశకాలాదు
లక్కఱలేదు. ఇదిశరణాగతిచేసి మంత్రోపదేశమగువరకునుండు పూ
ర్వాంగము. తర్వాతనుండవలసిన నియమములువినుము. ౧. పరులకను
కూలముగ బ్రవర్తింపవలయు. అందఱునునకంటె గొప్పవారిగ జూడ
వలె. ౨. పరులకు బ్రతికూలముగ వర్తింపదలపనేరాదు. ౩. రక్షకుడ
నగు నాయందు నమ్మకము. ఇందుమూడుసందేహములుగలుగును. పా
పమెక్కున. మోక్షమురావలెను. ఇందుకుసాధనము. ఒక్కమాఱు
నారాయణాయనుట. కనుక ఒక్కమాఱన్నందున చెప్పినఫలముగలుగున
ని నమ్మకముకలుగవలెను. ౪. ఆనమ్మకము గలిగి యనిష్టనివృత్తి, యి
ష్టప్రాప్తిచేయగల నన్ను వరించుట. ౫. తనయాత్మభారము నాపై బెట్టు
ట. ౬. పెట్టి యూరకుండక నామాటమేమిచేసినావు, నన్నుమరచిపో
కుమని నన్నుబీడించుచుండుట. అనగా నాధ్యానము గలిగి నామంత్రా
నుష్ఠానముచేయుచుండుటే, శరణొందినపిమ్మట ప్రమాదవశమున నేదేని
పాపముచేసినేని యనుతాపము గలిగి వాసునానామమును స్మరించ
నేని ప్రాయశ్చిత్తముచేసికొన్నవాడగును. శరణుబొందినవారిని రక్షిం
చినావాయని యడుగుదువేమొ భక్తులహృదయముపరీక్షించుటకు న
న్నివిధాలనై ననుకష్టములపాలుజేయుదును. ఆగియుండెనేని, యెంతమే
లయిన జేయుదును. కష్టమువృథాగాదు. మహాత్ములనాశ్రయించినవా
రు మేలుపొందుదురు. బలికుచేల ప్రహ్లాదులు నన్నాశ్రయించినవారు.
వారిఫలములజూడుము, నేనుబండ్రెండేండ్లబాలుడనై విశ్వామిత్రుని వెంట
నేగి దివ్యాస్త్రలాభమును, లక్ష్మీలాభమును బొందితిని. ప్రహ్లాదునిబలు
వాల్లబెట్టితిని. ఒకప్పుడు హిరణ్యకశిపు ప్రహ్లాదునిపై బహుకాష్ఠభారము

వేయించి యందగ్ని పెట్టించి వాయుసహాయమున బహుదూరమును ఆ
కాశమంత యెత్తునుగలుగు మంటల గలిగించెను. అప్పుడు ప్రహ్లాదుడు
తండ్రిఁజూచి యిట్లనియె. తండ్రీ యీయగ్ని విస్తారమయ్యెను గాలివల
న వృద్ధినొందినదయ్యెను. నన్ను గాల్చుచుండుటలేదు. అంతట బద్మము
లు పఱచినట్లున్నది. దిక్కులన్నియు జల్లగనున్నవి. సదా నన్ను బ్రహ్లాదు
డు దలచుచున్నాడు గాన వానినెల్ల విపత్తులందు నేను రక్షించుచున్నాను.
నన్ను నమ్మి నన్నాదరించి కొలుచువారికి నాపదలు రానీయను. వారుగో
రిచినదానికి వేయింతలు ఫలమిత్తును. ఇంతేలమీరు పొమ్మని గెంటివేసి
నను మిమ్ములనుమీయింటిని విడువను. నాభక్తుని గని పెట్టి భక్తునియందా
వేశించి జీతబత్తెములక్కఱలేకనే మీయింటిబానిసవలెనుండి యెంతనీ
చమైనపనినైనం జేయుచుందును. ఇందుకు నన్ను నమ్మి నారక్షణమునొం
దిన భక్తులే సాక్షులు. ఎఱ్ఱగాగాలిన యుక్కుగుండునందగ్ని యెట్లుండు
నో నాయందెక్కువభక్తిగలభక్తుని యందెప్పుడు నేనట్లావేశించియుం
దు. అట్లుండి నాభక్తునికిసదాసేవచేయుచుండుట నాకుబరమసంతోషము
ఇంతేల యట్టిష్ఠానినినేనే. వాడునాస్వరూపము. వాడునాకై యేపనిచేసి
నను అడుగడుగునకు బుణ్యమే. వాడు నను బూజించునపుడుపచారములు
తాఱుమాఱుగా జేసి నను కొన్ని జేసినను నాకుసమ్మతమె.

భ—నిన్ను ధ్యానించి, స్మరించుచున్నవాని రక్షించుటవిశేషమా.

శ్రీకృ—నేనే చెప్పబోవుచుండగా మరలనడిగినావు. విను. ఒకయా
డు లేడిపిల్లలగూడి తపోవనమునియొకయడవిలోనికివచ్చెను. అచటజీలు
కలు నయితము చంపు, కొట్టు, పొడువు, మ్రింగు, నములు, అనియే ప
లుకుచుండును. మఱియు నాయడవి యెట్లున్నదనగా, ప్రక్కలనీళ్ళుగల
గోతులున్నవి. అందువిషము గలుపబడినది. ఒకవైపున వలలు, ఒక
చెంతనురులుపన్నినారు. ముందు పెద్దపెద్దమంటలు పెట్టినారు. వెనుక
నుండి కిరాతులు కుక్కలను వెంటబెట్టుకొని తఱుముకొనివచ్చుచున్నా
రు. ఇట్టిస్థితిలో లేడిపిల్లలు తల్లికాళ్ళకడ్డుపడుచున్నవి. పాఱిపోవలనుగా
దు. దారిలేదు. లేడియప్పుడేమిచేయగలదు. వేటకానిసట్ల వేచుకొనుచు

స్నది. పుణ్యాత్ముడా నేనొంటరిదానను. దిక్కు లేదు. ఇంటపిల్లలున్నవి. మేతపెట్టలేదు. నాకొరకై నావచ్చు దిక్కుకేసిచూచుచు నలుచుచుండును. ఈపిల్లలు దారినెఱుగవు. భయమున మేయలేకున్నవి. నాయందుదయనుంపుము. పొదుగువిడిచి నాశరీరముననున్న మాంసమంతయు దీసికొని నన్ను విడిచిపెట్టి రక్షింపుము. బిడ్డలబ్రతికింపుము. నీకుమ్రొక్కెద. అని బెంగటిలి ప్రాణములయందును బిడ్డలయందును నిరాశజేసికొనియుండె. దానిగతియేమిగావలె. తిర్యగ్జాతిగాన దేవునిదలచు టెఱుగదు. అపుడు నామనసుకరిగినది. లక్ష్మియుజెప్పినది.

భ—నిన్ను దలపలేదే. నీకెట్లుదెలిసినది.

శ్రీకృ—నేను సర్వజ్ఞుడనుగానా. వినుము. అడవిలోమంటలెక్కునై వలలు, నురులుగాలిపోయినవి. మంటలభయమున నెఱుకువాండ్రు పారిపోయిరి. వారివెనుక శునకములు పోయినవి. అకాలమేఘము గల్పించి వానగురియించినాను. నిప్పుచల్లారినది. సంతోషించి లేడి, పిల్లలతో సుఖముగా నునికిపట్టునకుబోయినది. కావున నోభక్తుడా నన్నుదలపులో జేర్పకున్నను రక్షించినాను. రక్షణపనినాది. ఇంకొకకథవినుము.

రంతిదేవుడొక మహారాజు. బహుకాలము మహాధర్మముగా భూమిం బాలించె. కర్మవశమున రాజ్యధనాదులు పోయినవి. తిండికిలేక యిల్లు విడిచి కుటుంబముతో బయలువెడలి మూడుదినములుపవసించి యెట్లో నాలవనాడు కొంచెమన్నము, గంజిసంపాదించి యొకచోటజేరి తినుటకు సిద్ధపడగా నొక సన్యాసివచ్చి యన్నమడిగి పట్టుకొనిపోయెను. ఒకభిక్షుకుడుగంజి యడిగిపట్టుకొనిపోయెను. కొంచెమునీళ్ళుండగా నొకచండాలుడు పోయించుకొనిపెళ్ళెను. తనకు బిడ్డలకు ప్రాణములుకంఠగతమై యుండియు లేశమాత్రము సంశయము భయములేక యన్నము, గంజి యిచ్చివేసెనే. తనకుదాహమునకు నీరయినను లేకపోయెను. అట్టిదయాదార్యసాహసములుగలవాడుండునా. అపుడా రాజచంద్రునికి దేవతలు ప్రత్యక్షమై సకుటుంబముగా నతనికిస్వర్గమిచ్చిరి. మహాత్ముల యనుగ్రహము స్వర్థముగాదు. కష్టపడుండిపోదు. ఫలించును. ఈపైకథలవలన

సారతుణాస్వభావము తెలిసెగదా. ఒకచోట ప్రహ్లాదుడెక్కడభక్తుడా యని యడిగితివి. ఇప్పుడొప్పికొందువా.

భ—అగును.

శ్రీకృ—ప్రపత్తి చేసినవారిలో గుణాదులనుబట్టి ప్రపన్నులు, పదివిధములనుందురు. అందు. ౮. ౯. ౧౦ విధములవారు క్రమముగా శ్రీవైష్ణవ, ఏకాంతి, పరమైకాంతి యనునామములు గలవారగుదురు.

౧. శ్రీవైష్ణవుడుపాయబుద్ధిచే ననుదలచును. అనగా డబ్బియ్యగా వర్తకుడు బెల్లమిచ్చినాడు. ఇతడుతనలాభాపేక్షచేనైన నను దలచుచున్నాడు గాన నేడుగురికంటెనుత్తముడు.

౨. ఏకాంతి భగవంతుని యాజ్ఞారూపమున జేయుచున్నాడు. ఇందులో కొంతనిర్బంధముకనుపించుచున్నది.

౩. భగవంతునికిష్టమైనట్లుచేయించుచున్నాడు. అతనిముఖోల్లాసమే దాసులకుజ్జీవనము.

ఇందుగడపటివాడగు పరమైకాంతియుత్తముడు. వారుమరల రెండు విధములగుదురు.

౧. ఆర్తప్రపన్నుడు. ౨. దృప్తప్రపన్నుడు.

ఆర్తుడు శరీరమందురోత పుట్టి భగవద్విశ్లేషమును సహింపలేక భగవల్లాభముకొఱకు త్వరపడుచుండును. దృప్తప్రపన్నుడు శరీరమందిష్టముగలిగి యీజన్మమున రాకున్నను ఇంకొకజన్మమునకు మోక్షమువచ్చుననియుండును. మోక్షమొందువారిపుణ్యపాపములు రెండును నిశ్శేషముగా క్షయింపవలెను.

భ—వానిక్షయమెట్లు.

శ్రీకృ—నాకర్పింపవలెను.

భ—కష్టపడిసంపాదించిన పుణ్యధనము నీకిమ్మన్నావా?

శ్రీకృ—ఇచ్చిరేని పుణ్యమునకు బుణ్యమురాదా.

భ—నీకెంతకెంత కేసంతసింతువు.. దొంగకుదొరికినదేలాభము.

శ్రీకృ—నీపుణ్యరాశిని దాచికోను. ఒకరికియ్యను. నాకునీదయవల్ల

లోటులేదు. నాభార్యకు నగలుచేయించను. నీపుణ్యధనముమూటగట్టి కొని యేదేశముపాఱిపోను. నీపుణ్యపాపధనములు నీయొద్దనేయుంచును. నేను వానికి గావలియుందును.

భ—పుణ్యమేమిచేయుదువు. పాపముధనమెట్లగును.

శ్రీకృ—పాపముకుగవు. పాపమునానెత్తినిబెట్టి పుణ్యముంచుకొందల చితివా.

భ—పాపమేమిచేయుదువు.

శ్రీకృ—వెఱ్ఱివాడా నీపుణ్యపాపములు నేనుదినను. దూదిలోనగ్నిపడగానే కాలిపోయినట్లు నాపేరుచెప్పగానే పాపమునశించును. పాపము పోగొట్టుటకు నేను విశేషము శ్రమపడనక్కరలేదు. విభీషణుడు శరణు జొచ్చినపుడు సుగ్రీవాదులు వీడురాక్షసుడు, రావణునితమ్ముడు, పాపాత్ముడు రక్షింపగూడదని చెప్పినారు. అయినను వానిపాపముజోలి నాకేల, శరణొందినవానిని గ్రహించుట సత్పురుషులకు నిందితముగాదు. అని విభీషణుని స్వీకరించినాను. పుణ్యమైనను పాపమైనను నీకుభేదముగానుండును. నాకొక్కవిధమే పుణ్యమువలన బాపమును పాపమువలన బుణ్యమును నశించును. ఒకొకపుడు వేర్వేరుగానుభవింపబడును. పుణ్యసమర్పణ రెండువిధములు. ఫలముగోరియు ఫలముగోరకయు, మొదటిది నూటికి ఇరువదైదు వడ్డియప్పువంటిది. రెండవది వడ్డిలేని యప్పువంటిది. పాపమొక్కవిధము. ఫలముగోరడు. దేవుడానీప్రేరేపణచే జేసితినని యాఫలము నాకుదారవోయును. పాపమునానెత్తింబెట్టును.

శ్లో॥ పుణ్యస్యఫలమిచ్ఛంతి, నోపుణ్యంకురుతేజనః।
నపాపఫలమిచ్ఛంతి, పాపంకుర్వంత్యహర్నిశం॥

౧. పుణ్యముగోరి యర్పించినదానికి అఫలమునే యిచ్చెదను. ఒక కార్యముద్దేశించి సేకరించిన ధనము దానికే వినియోగపచ్చినట్లు.

౨. ఫలముగోరక యర్పించినది. ఒకసమ్మతమైనసన్నిధి. ఒకరాజు, ఒకభాగ్యవంతుడు నీయొద్దదాచిన ధనమువంటిది. ఒల్ల వానిచే

తికి డబ్బిచ్చితే బెల్లముగొనితినును. గవ్వలాటకు బెట్టును. పాలి చేయును. అట్లు చేతనులుత్తమపుణ్యమును, అల్పము, అస్థిరమునగు ఫలములకు వినియోగింతురు. నేనట్లుగాక పుణ్యమునిలువజేసి యుంచి యుచితముగా వినియోగించి యనగా పాపములు నశింపజేసి, పుణ్యమునకు భోగములనుభవింపజేసి రెండును క్షీణమైన పిమ్మట మోక్షమిచ్చెదను. పుణ్యముగాని పాపముగాని చేసినదానిననుభవించుటే మోక్షమునకు సుఖమార్గము. పూర్వసంచితములయిన వ్యాధులన్ని యొక్కమారే పోవలసినది. వానిఋణముదీర్చికొని విష్ణునిస్థానముచేరెదనని భీష్ముడు చెప్పినాడు మోక్షమిచ్చెడు జన్మమునవారికి పుణ్యపాపములు శేషముండెనేని వానిని వారిమిత్రశత్రువులకిచ్చెదను. ఆర్తప్రపన్నుడు మోక్షమునకు సిద్ధమైయున్నాడు కానివానిని వెంటనే తీసికొనిపోను. కొంతకాలముభూమిపైనుంతును. వానివలన నుపకారమున్నది. బద్ధసంసారులకు జ్ఞానోపదేశముచేసి ముముక్షువులజేయును. జ్ఞానోపయోగముగుగ్రంథములజేయును. ఇటులయిన పిమ్మట నాజన్మమందే మోక్షమిత్తును.

౨. దృప్తప్రపన్నుడు మోక్షముగోరినాడు శరీరమందాశవదలలేదు. వానికోర్కె ప్రకారము శరీరముంచుదును. కష్టములుగలిగింతును.

భ—ఆర్తునికి మోక్షమిచ్చి దృప్తునికి కష్టములుగలిగింపనేల. నీకుపక్షపాతమొందును. నీవుసహిష్ణుడవని సహస్రనామములలో నిర్వచింపబడెనే.

శ్రీకృ—ఆర్తుండు శరీరత్యాగమునే కోరుచున్నాడు. దృప్తుడు శరీరముగోరుచున్నాడు. అట్లుంచితినేని దానియందు రుచిగలుగును. సంసారమందిచ్ఛగలుగును. మోక్షదూరుడగును. కష్టములుగలిగెనేని దేహమందసహ్యముగలిగి నానిరక్షణగోరును. ఈపనివానియందుకరుణచేతనే చేసినాను.

శ్లో॥ మాతిస్థితానిభక్తేభ్యోహితబుద్ధ్యాకరోతిహి।
శత్రుత్వాదాన్నికర్మాణిబాలకస్యయథాపితా॥

దుర్జనులు దండనమున సజ్జనులు సామమున వశ్యులవుదురు. శ్లేష్మవ్యాధి కటురసము దగిలెనేని తగ్గును. కావున కాలానుసారమున నిగ్రహానుగ్రహములుపయోగింపుచుందును.

భ—ఇంతపనిగావలెనా?

శ్రీకృ—చిన్నపనియైనను యత్నము గొప్పదేచేయవలెను. ఇంకొకటిరాజునకున్నరాజ్యము, ధనము, పరివారము మొదలగునవి యతనికొఱకుగాదు ప్రజలబీడించి పన్నుకట్టవచ్చుకొని పరిపాలనమానివేసియా సొమ్ము తనభోగములకై వినియోగించెనేని తానునిందనొందును. ప్రజలకతృప్తిగలుగును. రాజునిరయమొందును. తనసంరక్షణకు, బలిచారక, పరివారాదులకువలసిన సొమ్మువెచ్చపెట్టి మిగిలినసొమ్ము ప్రజలకొఱకేవినియోగించవలెను. అట్లె నాశరీరమహిమపరివారాదులు నాకొఱకుగాదు. భక్తులునన్ను నిర్గుణముగా, సగుణముగా, అనేకదేవతారూపముగా నెట్లుపాసింతురో యట్లెవారిని నేనుభజింతును.

భ—నీవు కనుపడవు.

శ్రీకృ—అవును. కనుపడగానే శ్రద్ధతగ్గును. గర్వముపుట్టును. నిరంతరధ్యానము గలుగుటకే గోపికలనెడవాసినాను. నాలోకమువైకుంఠము ముక్తిస్థానము. నాశరీరము యజ్ఞమయము, వేదమయము, శక్తిమయము, దేవమయము, నాభార్యలక్ష్మిభాగ్యదేవత, భూమిలోకాధార, నీళవృత్తులతాదులబెంచును. దివ్యాయుధ భూషణాదులు తత్త్వస్వరూపము. పరిచరులుముక్తులనెచ్చువారు. అనంతగరుడవిష్వక్సేనాదినిత్యసూరులుపుడపుడు పుడమిపయి జనించి నాయాజ్ఞచొప్పున గ్రంథములు చేసి ప్రజలకుపదేశించి మోక్షమార్గాసక్తులజేయుచుందురు కాబట్టి నాస్వరూపాదులన్నియు లోకముకొఱకే గాని నాకొఱకుగావు. ఇట్టినన్ను సతతము ధ్యానింపవలయు నోటనారాయణాయని చేతులెత్తిమొక్కుచు ధ్యానము పుత్రమిత్రకళత్రాదులందు ధనధాన్యములందు, గృ

హాత్రే తాంత్రికులుండుటనేని ఫలములేదు. తాజచ్చిపోయినప్పుడు వారెవరుకూడరారు నాయిల్లు, నాపొలము, నాధనము అని మరణించినవానికిపిమ్మట నవితనకురాలేదు. వానికిదనవంటివారెందఱైరో, తానుమరల జన్మమెత్తినపుడే దేశమున నేయింటబుట్టునో, కావున జేయవలసినదేమన్న, నోటనీపుత్రమిత్రాదులబిలువుము, చేతడబ్బుపట్టి పెట్టెలోవేయుము. మనసున నను ధ్యానింపుచుండుము.

భ—నారాయణయనగా ఫలములేదందువేమి.

శ్రీకృ—అవును. ఇదివఱకు మనసంవాదములో వచ్చినసంగతులన్నిటికంటె ఇదిమొదలు చివరవఱకు జెప్పబడునంశములు మిక్కిలి ముఖ్యమైనవి. వినుము.

పుణ్యము మనసునజేసిన దెక్కువఫలమునిచ్చును.

శ్లో॥ పూజాకోటిసమం స్తోత్రంస్తోత్రకోటిసమోజపః ।
జపకోటిసమంధ్యానం ధ్యానకోటిసమోాయమః ॥

పాపము మానసికము దక్కువఫలమునిచ్చును.

శ్లో॥ శరీరజైః కర్మదోషైర్యాతిస్థావరతాంనరః ।
వాచికైః పక్షిమృగతాం మానసైరంత్యజాతితాం ॥

ధ్యానమెక్కువ, ఇంకొకవిశేషము, కలియుగమందు పుణ్యము తలచుకొన్ననే ఫలముగలదు. పాపముచేసినగాని లేదు. కలియుగమునబుణ్యము తక్కిన యుగములకంటె నెక్కువఫలమిచ్చును.

శ్లో॥ దృష్టిపూతంన్యసేత్పాదం, వస్త్రపూతంజలంపిబేత్ ।
సత్యపూతాంవదేద్వాచంమనఃపూతంసమాచరేత్ ॥

శ్లో॥ యమోవైవస్వతోరాజాయస్తవైషహృదిస్థితః ।
తేనచేదవివాదేతేమాగంగాం మాకురూంగమః ॥

మనశ్శుద్ధిలేక తిరుమణి తిరుచూర్ణములు, విభూతిదాల్చి, తులసిపేర్లును, తామరపూసలు, రుద్రాక్షమాలలు దాల్చినను తెల్లనిబట్టలుగట్టినను దైవముమెచ్చడు. ఇట్టివాడు డాంబికుడు. పేదలమోసపుచ్చువాడు. ఇవిలేకున్నను మనశ్శుద్ధిచాలును. అపుడీవిమలచిత్తవగుదు. అప్సరసలు

కొందఱు వివస్త్రలయ్యి యొకసరోవరములో నీరాడుచుండగా వ్యాసులు
వచ్చిరి. ఆయనంగనిబట్టలుకట్టిరి. శుకుడువచ్చెను. వస్త్రములుగట్టరైరి.
ఇచట మనశ్శుద్ధియె ప్రధానము. వ్యాసుడుబట్టగట్టినాడు. శుకునికిగోచి
యు లేదు. ఇట్టి శుకుడు ధర్మరాజశ్వమేధయాగముచేసినప్పుడు గంటకుం
డునగ్గఱకువచ్చి ఒకటిరెండు మెతుకులుదినెను. లక్షబ్రాహ్మణులు భు
జించినపుడు ఒకమారు మ్రోగెడుగంట కొంతసేపువిడువక మ్రోగినది.
శుకునిబోలు మహానుభావులుండుటరుదు. వీరిమహిమకు దపమేకారణ
ము తపమునకు ధ్యానము కారణము. మహామునులు తపముచేయుచు
న్నపుడు దేవతలు తమయధికారములు పోవునని భయపడి వేశ్యలను
బంపుదురు. వారివలలకు లోబడియనేకులు తపముమానుకొని వేశ్య
భోగిలోలురై యుండిరి. వారొకవేళతపముచేయుదమనుకొన్నను ధ్యా
నమునిల్వదు. ఉన్నతపోధనము వ్యయమగుట, అర్జించుటకు దెలిపి, మ
నోనిశ్చలతలు లేకుండుట. ఇట్లు మాందకర్ణి, సౌభరిమొదలగువారు త
పోభంగమునొందిరి. ఇదిగాక కొందఱు వేశ్యలకు లోబడకున్నను కోప
ముగలవారై యావేశ్యలకు శాపమిచ్చితామాచోటువిడిచిపోవుచుండిరి.
కొందఱుతపశ్శాలులు స్వల్పకార్యమునకు దపోధనమువెచ్చింపనిష్టపడ
రు. ఒకప్పుడు పెద్దకఱవువచ్చెను. అపుడు విశ్వామిత్రుడన్నముదొరక
క గృహస్థులయాచించియు బడయక యొకరాజిచ్చెదనన్న రాజద్రవ్య
ము రాజసద్రవ్యమని యంగీకరింపక పస్తుండి తూలిపోవుచు జండాలవా
టికంజేరి రాత్రినిశీథివేళ మాదిగవాడు గుడిసెపై వేసికొన్న కుక్క
మాంసము దొంగిలింపజూచెను. వాడుగనిపెట్టి యెవడవురా తెగవేసెదన
నెను. నేనువిశ్వామిత్రుడను. ఆకలియోపలేను. ప్రాణముపోవుచున్నదనె
ను. వాడదరిపడి యయ్యా, మీరుబ్రాహ్మణులరు మహాతపశ్శాలులు,
మాలపల్లిలోనికి రానగునా కటకటా కుక్కమాంసమాశింపదగునాజం
తువులలో గుక్కనీచమైనది. నన్ను క్షమింపుడన్న, విశ్వామిత్రుడిట్లనియె.
ప్రాణమునిలిచినేని క్రొమ్మఱదపోమహిమవలన గుక్కమాంసము దిన్న
పాపముపోగొట్టుకొనగలను. నీకుబుణ్యము గలుగునని వానిని వేడికొనెను. రా

జద్రవ్యము నిష్టపడనివాడు చండాలద్రవ్యమునకిష్టపడెను. ప్రాణమువోవుటకొప్పుకొనెను. తపోన్యయమునకొప్పలేదు. తపోధనమంతవిలువగలది.

చ. ఒకమునిగానలోదపము న్రగతజేయుచునుండ దేవనా
యకుడునిజాధికారమునకంత్యపుగాలమొయంచుభీతుడై
యొకపదునైనకత్తియిడి యోఋషివర్యుడదీని జూచుచుం
డు కరుణగల్గినాపుడు ఘనుండడనమ్మిగ్రహించెగత్తియున్.

మరలనేవచ్చువరకు నుంచుమని చెప్పియిచ్చి యింద్రుడరిగె. మునితపముచేయుచున్నను చిటుక్కుమనగానే కత్తినెత్తికొని పోవుటకు దొంగలువచ్చిరేమోయని కనుదెఱచిచూచుచుండును. తపముచాలించగానే కత్తిదీసికొని యడవివెంబడిదిరిగి కత్తిపదునుచూచుటకు జెట్లనరకుచుండెను. ఇట్లు తపోనియమమూని కత్తియందు ధ్యానముంచెను. ఇంద్రునికోర్కెనెఱవేరెను. పండరీపురమున బుండరీకుండను నొక్కపాఱుండు గలండు. అతనికిభార్యగలదు. అయినను వేశ్యాలోలుడయి ధనమంతయు వెచ్చపెట్టెను. తుదకు వృద్ధులయిన తలిదండ్రులనిలువెడలగొట్టివారిదగ్గఱనున్న సొమ్ముగూడలాగికొనెను. అదియంతయు వెచ్చపెట్టి భార్యంగూడి కాశికిబ్రయాణమై వెళ్లెను. కాశికిసమీపముననున్న యొకగ్రామమునదిగెను. అందుమిక్కిలి జ్ఞానియు పితృభక్తుడునగు కుక్కుటమునియను విప్రుడుగలడు. పుండరీకుడామునింగని యయ్యా కాశి యిక్కడికి నెంతదూరమని యడిగెను. కుక్కుటముని యయ్యా, ద్విజవరా కాశి యను మాటే నేను వినలేదని చెప్పెను. అదివిని పుండరీకుడు కోపముగలిగి పాపాత్ముడా కాశికిగడుప్రాంతముననుండియు గాశినెఱుగనంటివి. విన్నను స్మరించినను పునీతులజేయు వారాణసి నెఱుగనంటివి. నీ మొగముజూడరాదని యక్కడినుండి లేచిపోయెను. ఆరాత్రి రెండుజాములనేళ ముగ్గురు స్త్రీలు దేహమున ముఱికిగాఱుచు జూడ రోతపుట్టించుచు దుర్గంధముగలిగి కుక్కుటమునియింటికివచ్చిరి. వారిని బుండరీకుడు చూచెను. మరలనాస్త్రీలు ఉదయమునకుముందు దివ్యదేహములు దివ్యవస్త్రములునుదివ్యభూషణములుదివ్యకుసుమసుగంధగంధములునుధరించి

కుక్కుటముని యాశ్రమమునుండి బయలు వెడలివచ్చిరి. వారింజూచిపుం డరీకుడు మీరెవ్వరు. ఎక్కడివారలు. రాత్రియిమ్మంజూడ ననహ్యమయ్యె. ఇప్పుడిట్టి మనోజ్ఞవేషము లెట్లువచ్చెనని యడిగె. అపుడువారతని కిట్లనిరి. మేము గంగా యమునా సరస్వతులను నదులము. ప్రతిదినము పాపాత్ములు మాలోమునిగి వారిపాపములు మాకప్పగించి పోవుదురు. అందువల్ల మేము రాత్రియట్టిరూపములొందితిమి. మహానుభావుడగు కుక్కుటముని యింటపెంటలూడ్చి యెత్తిపాఱవేసి యిల్లలికి ముగ్గులువెట్టి మాపాపమువాసికొని యిట్టిశరీరవస్త్రాదులు దాల్చి పోవుచుందుము. నీవుమహాపాపివి. నీమోముజూడరాదు. ఛీ మాయెదుట నుండకుమనిరి. అప్పుడు పుండరీకుడు భయపడి గడగడవడకుచు దల్లులారా యేమంతపాపమేమిచేసితిని, కుక్కుటమునికంత ప్రభావమెట్లుగలిగె, నాపాపమెట్లు వోవును దయనుంచి చెప్పుడన్న వారిట్లనిరి. కుక్కుటమునివంటి మహానుభావుడులేడు. అతనిప్రభావమునేము వర్ణింపజాలము. అయిన నలవియగునంత జెప్పెదము. అతడు ధర్మాత్ముడు. విష్ణుభక్తుడు. విశేషించి మాతాపితృభక్తుడు. పితృశుశ్రూషంజేసి యతనికి మహత్త్వగలిగె. ఏపనియైన మానుంగాని పితరులకు ననుదినముదత్తత్కాలోచితకృత్యములు మానడు. కాననేయతనికి గాశీసంగతి దెలియదయ్యె. అట్టిపుణ్యాత్ముని గాఱులాడితివి. చిన్నప్పటినుండి తలిదండ్రులయెడల నాదరముగలిగి వారుచెప్పినమాటవినుచు వారికిబరిచర్యలు చేయుచుండువారికిదక్కనపుణ్యమెందుకు. నీవతెదలిదండ్రులయొద్దనున్న సొమ్ముదీసికొని యిలువెలువరించిన పాపి లోకములో నింకొకడుండునా, నీవుకాశికిబో, రామేశ్వరమునకుబో, నీపాపమునశించునా, తలిదండ్రులయంత్యకాలమున గనిపెట్టియుండి యుత్తరక్రియలు చేసినవాడేపుత్రుడు. దరిద్రదశలోమగనిని భక్తితోజూచిన దేభార్య. ద్రవ్యవిభాగకాలమున దరిద్రుడగు సోదరుం గనిపెట్టినవాడే భ్రాత. ఆపత్కాలమందు రక్షించినవాడే మిత్రుడు. కన్నుగాలుచెడి ముదుసళులయి పరాపేక్షగలిగియున్న తలితండ్రుల సొమ్ము దీసికొని యిల్లువెడలగొట్టితివి. పదోపూర్వజన్మకృతపుణ్యవశేషముచే

మమ్ముజూడగలిగితివని చెప్పెవారు మూవురదృశ్యులయిరి. అప్పుడు పుండరీకుడత్యద్భుతపడి భార్యంగూడి వెనుకకుదిరిగి యింటికివచ్చి తలిదండ్రుల దోడితెచ్చి మిక్కిలిభయభక్తులతో నిరంతరము పరిచర్యసేయుచుండె. వానింగని తలితండ్రులును లోకులును మిగులసంతసించిరి. ఏనును మిగుల మెచ్చుకొంటిని. పుండరీకుడు నాయెడ మిక్కిలి భక్తి గలిగియుండె. ఒకనాడు నేను కృష్ణవేషముతో వానికిబ్రత్యక్షమైతిని. అప్పుడు పుండరీకుడు తనతలిదండ్రులకుపచారము చేయుచుండె. నన్నుజూచి యొకయిటుకరాయి విసరివేసి దానిపైన నిలువుమని చెప్పెను. నేనట్లు నిలువబడితినిగాని, లోకములోనన్ని వస్తువులకంటె దేవుడెక్కువగదా. ఎన్నితపములు, దానములు, వ్రతములు, పుణ్యములు చేసినను గానరాడు. అట్టినేను తనకు దగ్గరసాక్షాత్కరింపగా నవమానించెనేమీడు భక్తుడా, యని నేను కోపము గలిగి వానినిశపించి యంతర్ధానము నొందవలసినదేగదా, నేనట్లు చేయలేదు. అట్లు చేయుటయు వివేకము. వాడుమంచిపని చేయుచున్నాడు దానికి సంతోషింపవలెను. నేను సంతోషించినాను. స్త్రీకి పతిపరిచర్యయెట్లో కుమారునికి తలిదండ్రుల యుపచారమట్టిది. తర్వాత వారేపుణ్యములైన జేయవచ్చును. అపుడు పుండరీకుడు తలిదండ్రులపూజ ముగించినను గని క్షమించుమని వేడి స్తోత్రము చేసి నావలననేకవరములు గైకొనె. ఇప్పటికి నేను బండరీపురమున నిటుకరాతిమీద నే మొదట నెట్లుంటినో యట్లు నిల్చియున్నాను. పండరీపురమున బుండరీకుని పేర బుండరీకతీర్థమని యొకటిగలదు. పండరీపురమునకు బుండరీకపురమనియు పేరుగలదు. కాబట్టి పుండరీకుడు నేను బ్రత్యక్షమైనను తలిదండ్రులయందు ధ్యాసము గలిగియున్నాడు కావున నిశ్చలధ్యానము ముఖ్యము. మరణకాలమందు దేవుని ధ్యానము, స్మరణము ముక్తి నిచ్చునని యనేకశాస్త్రములందుగలదు. అదికుదురుటయరిది. చిన్ననాటనుండి యలవాటుగానిపని పట్టుపడదు. కొందరేదో మనోవ్యాధి పట్టుకొనిగాని లేక భ్రాంతిచేగాని ద్రవ్యము లేక తమకోర్కె నెఱవేరలేదని కృశించిపోయి కుళ్ళిచత్తురు. అంతేకాని తమ కోర్కెతీరదు. అవికర్మవశమైజరుగును. చిన్నప్పటినుండి భగవద్ధ్యాన

మునువదిన వారు నిరతము మరణకాలమందన్యచింతగలిగి మోక్షము పోగొట్టు
కొన్నారు. భరతుడు మహాజ్ఞానియయ్యు దల్లిలేని లేడిపిల్లను పెంచినా
డు. అదిసాయంకాలమడవిలో దిరిగివచ్చుటలో గొంచెము ఆలస్యముచే
సినా యయ్యో యేమో యేమయితివే నిన్నే క్రూరజంతువులైన జంపివేసెనా
యనిమొగము చూచుచుండును కొన్నాళ్ళకా లేడి మృతినొందెను. అది
మొదలతడు తపమునూని యో లేడీ యిక్కడదిరిగితివే, నీయడుగులజా
డలివిగో; ఇదే నీకొఱికిన మొక్కలు దలలులేకున్నవి. కొమ్ములతో నన్ను
గోకుచు నాలుకచే నాకుచు, నేనుసమాధిలోనున్నపుడు నన్ను దాకినపు
డు గనులెత్తిచూడగా దూరముగాబోదువే, నీవెక్కడదొరుకుదువని ప
లవించుచు గొన్నాళ్ళకు శరీరము విడిచెను. లేడియైపుట్టెను.

గోవిందపాదుఁడొక బ్రాహ్మణసన్యాసి. కాశిలోనుండె. ఒకనాడువసం
తు వేసవిలో రెండుజాములవేళ గంగకు స్నానమునకేగెను. స్నానముచే
సివచ్చునపుడు కాళ్లెండలో మిక్కిలి కాలుచుండెఁగాన దానికిదాళలేక
గంగయొడ్డునొకచోట వేరొకరిచే విడగట్టబడియుండిన యొకచెప్పులజోడు చూ
చి యడుగులకు తొడిగికొని యింటికివచ్చెను. ఇంటికడజోడువిడిచి యొకశి
ష్యుంబిలిచి యీచెప్పులజోడు దీసికొనిపోయి గంగయొడ్డుననున్న దాని
యజమానికొప్పజెప్పి రమ్మనిపంపెను. శిష్యుఁడు గంగయొడ్డునకువచ్చెను.
మనుష్యులెవ్వరు కనుపించలేదు. అడిగెను. విన్నవారు లేరు. అపుడుశి
ష్యుడాజోడక్కడవిడిచివచ్చి గోవిందపాదునితో జరిగినవృత్తాంతము చెప్పె
ను. అతడు. బ్రతికియున్నంతకాలము చండాలద్రవ్యముపయోగించితినే
యను మనోవ్యాధితోనే యుండి మృతుడయ్యెను. అమాదిగవానికి గొ
డుకై పుట్టెను. కానిభరతుడు, గోవిందపాదుఁడు జ్ఞానులుగావున జాతిస్మ
రులై పుట్టిరి.

మరణకాలమందే రోగముచేతనో స్మృతియేయుండదు. ఉండెనేని,
యమ్మా! యయ్యో యనుగాని భగవన్నామము చెప్పరు. కొందఱు పైవారు
రోగిదగ్గఱనుండి పురాణపఠనము భగవన్నామసంకీర్తనము చేయుచుం
దురు. అవియంతగా పనిచేయునవి కావు. చిన్ననాటినుండి యభ్యాసముగా

వలయు. పురుషుడు సంసారమున గుమ్మరపురుగుబురదలో దిరుగునట్లుం డవలెను. నిరంతరభగవద్ధ్యానము, గురుధ్యానమును ముక్తినిచ్చును.

ఇట్లు నీవడిగిన విషయముల కనేకవిధములయిన యుత్తరములుచెప్పి నాను. నీకు తెలియని విషయములు నిన్నావేశించి నీవలన బయలుపర్చి నాను. నాయందుభక్తియుంచి యీగ్రంథము శ్రద్ధగా జదివినవారికి హాపరసుఖము లిచ్చెదను. "కేశవస్సర్వలాభాయ, సకలఫలప్రదో హివిష్ణుః నేను రాముడనై సీతంగూడి సభలో జ్ఞానోపదేశముచేసినపు డు ఒకటిరెండుముక్కలుచెప్పితినంటిని. అవిచెప్పెదవినుము.

వాక్యములు.

౧. నేను చెప్పెడునదినమ్ముము.

౨ { ౧. నన్నుగొలువుము.
౧. నేనునిన్నురక్షించెదను.

భ—తర్వాయి తేపుచెప్పెదను. శ్రీకృష్ణా.

శ్లో॥ శక్తేస్సూపసదత్వాచ్చకృపా, యోగాచ్చశాశ్వతాత్।
ఈశేశితవ్యసంబంధాదనిదంప్రథమాదపి॥

శ్లో॥ రక్షిష్యత్యనుకూలాన్న ఇతియాసుదృఢామతిః।
సవిశ్వాసోభవేచ్ఛక్రిసర్వదుష్కృతనాశనః॥

ఉ. శ్రీహరివాసుదేవుడతసీకుసుమాభశరీరుడిందిరా
మోహనుడబ్జనేత్రుడు ముముక్షుజనార్చితుడత్యుదారతో
త్సాహదయాదిభూషితుడు సర్వజగత్స్థితిహేతుభూతుడం
హోహరణుండు గొల్వడిడు నోజనులార యభీప్సితార్థముల్.

మ. సరసీజాక్షము, శ్రీనివాసమునునాసంబద్ధనాథంబునుం
దరహాసంబువినీలదేహముకుపీతస్వర్ణచేలంబు త
త్పరభక్తప్రజరక్షకంబునిఖలవ్యాప్యంబునారాయణం
బరజంబూర్జితసాత్వికంబునగునయ్యాకారమేలున్సదా.

శా. శ్రీలక్ష్మీలలితోరువక్షశుభరాజీవాక్షసర్వజ్ఞనా
నాలోకావనదీక్షభక్తశుభసంధానానురక్తాసదా
లీలాలోకవిలాసభావరచితాలింగాంగధాత్రీసతీ
నీళాసుందరహాసప్రోవవెననున్నెనెవ్వాడుక్రొక్కడన్॥

సంపూర్ణము.

శ్రీలక్ష్మీవిజయము.

ప్రస్తుతము కవులనేకులు తెనుఁగున ననేక నాటకములు నవలలు వ్రాయుచున్నారు. ఈలక్ష్మీవిజయ మనేక పురాణాది గాథలు కలిగియున్నది. నాటకరూపమున గాని కథారూపమునగాని యుండదని పెక్కండ్రిష్టపడుదురు. నాల్గవతరగతిలో జదువుబాలురకును తెలియులాగున సులభముగను, వచనముగను, సంభాషణరూపముగను, శృంగారాద్భుతహాస్య కరుణాది రసము గలదిగను, అక్కడక్కడ కొన్నిపద్యములు గలదిగను రచింపబడెను. కొన్నిపురాణాదులలోని శ్లోకములును, వ్రాయబడెను స్వభావోక్తులు మెండుగాగలవు. నీతి, ధర్మము పతివ్రతల కథలుగలవు. కవులు పండితులు, భక్తులు, సరసులు, స్త్రీలు చూడదగును. "విద్వానేవ విజానాతి విద్వజ్జన పరిశ్రమం నహివంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనాం." అన్నట్లు రసికులు దీనిగుణదోషముల దెలియుదురు. పతివ్రతా ధర్మముద్దేశించి యీగ్రంథము వ్రాయబడెను. కావున ముఖ్యముగా స్త్రీలును జూడదగును. ఆత్మభగవదధీనము భగవంతుడు భక్తపరాధీనుడు. భక్తక్రీతుడు భక్తవిజయముజూడుడు. గోపికలు చెప్పిన నేరములకు యశోదకృష్ణుని రోటికిగట్టి శిక్షించినది. కృష్ణుని సౌలభ్యము సౌశీల్యము కనుపర్చబడినవి. లక్ష్మీవిజయమునందు చెప్పబడిన నేరమునకు దగినట్లు ధర్మదేవత శిక్షించినాడు.

1. వాది శ్రీమహాలక్ష్మి.
2. 1 వ ప్రతివాది లేక ముద్దాయి శ్రీకృష్ణుడు.

శ్రీ 2. వ ప్రతివాది భూదేవి.

4. 3 వ ప్రతివాది గంగాదేవి.
5. వైకుంఠవర్ణన.
6 రమానారాయణులు జూదమాడుట.
7. బ్రహ్మాదిదేవతలు వచ్చుట.
8. శ్రీభూసంవాదము.
9. లక్ష్మి వైకుంఠమువిడిచి క్షీరాబ్ధికేగుట.
10. సముద్రుడు లక్ష్మికి ధర్మములు చెప్పుట.
11. యమ ఇంద్ర బ్రహ్మ శివసభలకు లక్ష్మి కృష్ణునిపై దావాఅర్జీ వ్రాసిపంపుట వారువారు త్రిప్పివేయుట.
12. ప్లీడరు వాల్మీకి లక్ష్మికి ధర్మము చెప్పుట.
13. ధర్మదేవతకోర్టులో వ్యాజ్యము వేయుట.
14. కృష్ణుడాన్సరిచ్చుట. ప్లీడరువసిష్ఠుడు.

సారాంశములు.

1. ఈదావా యీకోర్టువారు విచారింపవచ్చునా.
2. దావాకుకాలదోషముపట్టినదా.
3. 2-3 ముద్దాయీలు ఈదావానుండి తొలగింపబడవచ్చునా.
4. వైకుంఠము వాదిసొత్తా.
5. వాదిపైని 1 ముద్దాయీకి ప్రేమగలదా.
6. వాదిని 1 ముద్దాయీ వదలి యవతారములెత్తినాడా.
7. రావణవధానంతరము సీతయగ్నిప్రవేశమైనది. తిరిగియానేరమునకు వాల్మీకాశ్రమమందు వదలివేయుబడినది. దీనికి దగినకారణమున్నదా.
8. 1 ప్రతివాది, లేక ముద్దాయీ చేసిన నీచకార్యములు నేరములా.
9. ఆనేరములకును 7 సారాంశములోని నేరమునకును ముద్దాయీ శిక్షార్హుడా.

15.-1 ప్రతివాది నీచకార్యములుచేసి పరువు తక్కువవాడై నా...
కావునపుణ్యాశ్రమరూపమునవివాహబంధనివృత్తి కావచ్చునా...

వాదిసాక్షులు.

16. శివుడు, ఇంద్రుడు, ఆంజనేయుడు.

[1] ప్రతివాదిసాక్షులు.

17. బ్రహ్మదేవుడు శేషు...
18. కృష్ణుని సాక్ష్యము 24 పేజీలున్నది.
19. నారదుడు ధర్మలోకములో లక్ష్మీనారాయణులతో మాట్లాడి...
కలహము పెంచుట.
20 లక్ష్మీకృష్ణసంవాదము.
21. ధర్మదేవత తీర్పునాయుట. సప్తర్షులు జూరర్లు. వ్యాసులు, అ...
22. కృష్ణునిపై నేరము మోపుట. (ప్రా కేటు...
23. కృష్ణునికి పహారా తీసికొనుట.
24. కృష్ణునికి [illegible] 25 కృష్ణునికి శిక్ష.

ఇంకననేక విషయములు అనుక్రమణికలో వ్రాయలేదు.

ఈగ్రంథము 35 ఫారములు పైగానుండును. 2-3 మాసములకు ముద్రితమగును,

కాగితపుబైండు 1—0—0
కాలికోబైండు 1—4—0

ఏరకముపుస్తకము కావలెనో తెలియచేసి ఖరీదు సగముమా...
...గలవారికి అందముగాను మనీఆర్డరుద్వా...

రా పంపవలెను. గ్రంథము అచ్చునుండిరాగానే తక్కిన ఖరీదుకు వి. పి. గా పంపబడును. **10** పుస్తకములొక్కసారి తీసినవారికి 1 పుస్తకము పైగా నీయబడును. పుస్తకములు కొనువారికి పోస్టుఖర్చులు లేకనే బుక్కులు పంపబడును.

ఈనోటీసులు మీరుచిత్తగించి మీస్నేహితులకు జూపుడు పంపుడు.

కాకినాడ, ...విధేయుఁడు,

21 ముంగు వేంకటలక్ష్మీ నృసింహా రావు

పంగనామములవారియిల్లు పాత కాకినాడ.

Sree Venkareswar Vidyasagar Press Cocanada.